
సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

సోమవారం • 12 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 224 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



ఆదివారం ఉదయం బీచ్‌రోడ్డులో జరిగిన సీనియర్ నేషనల్ త్రైతలాన్ ఛాంపియన్ షిప్ 2017-18లో స్విమ్మింగ్ అనంతరం సైక్లింగ్‌లో పాల్గొన్న క్రీడాకారులు - ఫోటోగ్రాఫర్, న్యూస్‌లీడర్

అబద్ధాల... అశోక్‌బాబు



• ఏ ఎండకు ఆ గొడుగు • సమైక్యాంధ్ర 'ద్రోహి'గా ముద్ర
• విభజన చట్టం అంశంతో మళ్లీ సరికొత్త నాటకం
• స్వంత ప్రయోజనాలే తప్ప.. ఉద్యోగుల సంక్షేమం గాల్లోకి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీ ఎన్జీవోస్) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న అశోక్‌బాబు మళ్లీ తన నాటకానికి తెరతీశారు. అబద్ధాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా, వెన్నుపోటు వీరుడుగా, సమైక్యాంధ్ర ద్రోహిగా అనేక బిరుదాంకితులైన అశోక్ నాలుగేళ్ల తరువాత మళ్లీ పెద్ద ఎత్తున మరో ఉద్యమమంటూ ప్రజలు, ఉద్యోగుల ముంగిటకు వస్తున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు వేస్తూ ఒక వైపు ప్రజలకు, మరో వైపు తమను నమ్ముకున్న ఉద్యోగులకు నామాలు పెడతారన్న ప్రచారం ఇప్పటికీ వుంది. గతంలో ఉవ్వెత్తిన ఎగిసిన సమైక్యాంధ్ర ఉద్యమం సమయంలో 'నేను సైతం" అని చంకలు గుద్ది, వివిధ ఉద్యోగ సంఘాలను సమాయుత్తం చేసి, తీరా ..ఉద్యమం తీవ్రతరం అవుతున్న సమయంలో ఆఖరి క్షణంలో తెలివిగా తప్పించుకున్న వైనం యావత్ రాష్ట్ర ప్రజలకు , ఉద్యోగులకు కూడా తెలిసిందే. ఆ రోజుల్లో రాజకీయ నాయకులకు అమ్ముడుపోయి సమైక్యాంధ్ర ఉద్యమాన్ని నీరుగార్చారని యావత్ ప్రజలంతా దుమ్మెత్తిపోసిన విషయం తెలిసిందే. సమైక్యాంధ్ర నినాదాన్ని అందుకొని దిక్కులు పికటిల్లేలా అరచిన వైనం.. ఉద్రేకంగా ఇచ్చిన ప్రసంగాలు ఛలో ఢిల్లీ.. ఛలో హైదరాబాద్.. ఛలో విజయవాడ.. అంటూ ఇచ్చిన పిలుపు రాష్ట్ర ప్రజలకు గుర్తుండే వుంటాయి. ఆ సందర్భంలో వెన్ను చూపి ఎలా పారిపోయారో, ఉద్యమాన్ని ఢిల్లీ పెద్దల పాదాల కింద పెట్టి ఎలా సాగిలపడ్డారో.. సీన్ బై సీన్ గుర్తుండే వుంటుంది. మళ్లీ ఇప్పుడు అలాంటి సీన్ రిపీట్ కాబోతోంది. ప్రత్యేక హోదా విషయంలో అశోక్ అప్పుడు ఉద్యోగులు, ప్రజలకు ఎలా కనికట్టు కట్టారో ? అయన వెనుక వుండి నాటకం నడిపించిన నేతలెవ్వరో కూడా చాలా మందికి తెలిసే వుంటుంది. అప్పటి సమైక్యాంధ్ర డ్రామాలో అశోక్ బాబుకు అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, మంత్రి గంటా శ్రీనివాసరావు మార్గదర్శకులైతే ,ఈసారి నాటకంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి గంటా శ్రీనివాసరావు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. సమైక్యాంధ్ర ఉద్యమం సమయంలో అశోక్ అమ్ముడు పోకుండా నిజాయితీగా నిలబడి వుంటే హోదాకు చట్టబద్ధత వచ్చేదని, రైల్వేజోన్ ఏర్పాటుకు కమిటి నిమామకం కాకుండానే ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు చట్టబద్ధత లభించేదని, రెవెన్యూ లోటు పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని నిర్ణయించేవారని పలువురు పేర్కొంటున్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు జిల్లాల సర్వతాముఖాభివృద్ధికి నిధులు కేటాయింపు జరిగి వుండేదని, అయితే అవన్నింటినీ పక్కనపెట్టి అశోక్‌బాబు స్వార్ధ స్వప్రయోజనాలకు పెద్దపీట వేశారన్న వాదన వుంది. సమైక్యాంధ్ర ఉద్యమంలో అశోక్‌బాబు చిత్తశుద్ధితో వ్యవహరించి వుంటే రాష్ట్ర విభజనే జరిగి వుండేది కాదు. రాజకీయ నాయకులు ప్రజలను పక్కదోవపట్టించినంత ఈజీగా ఉద్యోగుల విషయంలో మిగతా 2లో ▶

టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు వీరే

ఖరారు చేసిన చంద్రబాబు

• సీఎం రమేష్‌కు మరో ఛాన్స్ • వర్ల రామయ్యకు అవకాశం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తెలుగు దేశం పార్టీలో నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు తెరపడింది. రాజసభ్య అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత చంద్రబాబు దాదాపు ఖరారు చేశారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్‌ను రాజ్యసభలో కొనసాగించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. సీనియర్ నేత వర్ల రామయ్యకు అవకాశం ఇచ్చారు. టికెట్ కోసం పలువురు నేతలు ప్రయత్నించి నప్పటికీ... చివరకు వీరిద్దరికీ అదృష్టం దక్కింది. టీడీపీ ఏపీ మిగతా 2లో ▶

పసలేని... పల్స్ పోలియో

• సిబ్బంది కిట్టుబాటు • బూత్ వద్ద నలుగురు బదులు ఒక్కరే వలంటీర్
• విద్యార్థులు,ఇతరులతోనే కార్యక్రమ నిర్వహణ • ఆఖరి వరకు వేచి వుండని వలంటీర్లు
• నిధులు వినియోగంలో అధికారుల చేతివాటం ?



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ప్రతిష్టాత్మకమైన "పల్స్" పోలియో కార్యక్రమ నిర్వహణలో అధికార యంత్రాంగంలో చిత్తశుద్ధి లోపించినట్టు తెలుస్తోంది. రాను రాను ఈ కార్యక్రమం పస లేకుండా పోతోంది. పోలియో రహిత సమాజం కోసం కోట్లాది రూపాయలు నిధులతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహి స్తున్న విషయం తెలిసిందే. అయితే ఆదిలో వున్నంత సీరియస్‌గా ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతం నిర్వహించడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశానుసారం క్రమం తప్పకుండా విడత, విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నప్పటికీ, జిల్లాలో తూతుమంత్రంగా నిర్వహిస్తూ అధికారులు ప్రభుత్వానికి కాకిలెక్కలు చెబుతున్నట్టు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా మిగతా 5లో ▶





వివేకవంతమైన పాలన

కలెక్టర్ కృషితో మారిన జిల్లా రూపురేఖలు

ప్రగతిపథంలో విజయనగరం



విజయనగరం, న్యూస్‌లీడర్ : ఆలోచనకే ఆచరణ.. అధికారానికి వివేకము తోడైతే ఆదారే వేరు. ఎంత చదువుకున్నామన్నది ముఖ్యంకాదు, సంస్కారం ఎంత ఉందన్నది ప్రధానం. అధికారహోదా ముఖ్యం కాదు, ప్రజాభిష్టానికి అనుగుణంగా నడుచుకోవడం ప్రధానం. ప్రజల మనసు తెలుసుకుని తదనుగుణంగా అధికారాన్ని వినియోగించే అధికారులు మచ్చుకుకూడా కానరాని ప్రస్తుత పరిస్థితులలో నేనున్నానంటూ... ఆచరణలో చేసిచూపించిన ఘనత విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్‌కే దక్కుతుంది. ఉన్నతాధికారి ఎవరైనా మృదుభాషణ, చెరగని చిరునవ్వు, ఎదుటివారు చెప్పింది వినే ఓర్పు అత్యవసరం. వాటికి నిలువెత్తు రూపం వివేక్ యాదవ్. అందుకే ఆయన ఏ రంగంవైపు దృష్టిపెట్టిన విజయం వరించక తప్పలేదు. జిల్లాలోని పలువురు అధికారులకు, ఉద్యోగులకు ఆయనిప్పుడు ఓ ఆదర్శవంతమైన పరిపాలనాధికారి, పరిపాలనకి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని చెప్పడంలో ఎలాంటి సంశయం లేదు. పేరులోనే కాదు ఆయన తీరులోనూ కూడా "వివేక"ం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

నొప్పించక... తానొవ్వక!

ఇది చాలా కష్టం. అందరినీ సంతృప్తి పరచడం ఎవరితరమూ కాదు. అందులోనూ ఒక జిల్లా కలెక్టర్‌కు కత్తిమీద సామే. ఎందుకంటే ఒకవైపు ప్రజాప్రతినిధులను, మరోవైపు రాజకీయ నాయకులను, ప్రభుత్వాన్ని,అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరిచేలా పాలన చేపట్టడం అంత ఆషామాయిషీ కాదు.ఏ ఒక్క వర్గానికి అసంతృప్తి కలిగినా అంతా రచ్చరచ్చే. జిల్లాలో ప్రభుత్వ ప్రతినిధిగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రూపొందించి అమలు చేసే పథకాలను ప్రజల ముందుంచాలి. ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలి. ఇందుకు మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 12-3-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

అబద్ధాల... అశోక్‌బాబు

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహారించలేరు. ఉద్యోగ సంఘాలు పట్టు బిగిస్తే రాజకీయ నాయకులు సైతం వారిని కాదని సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోలేవు. ఈ నేపథ్యంలో నాడు అశోక్‌బాబు అమ్ముడుపోకుండా వుంటే రాష్ట్ర విభజన జరిగి వుండేది కాదన్న వాదన వుంది.

ఉద్యోగులను అడ్డంపెట్టుకొనే...

రాష్ట్రంలో లక్షలాది మంది ఉద్యోగులను అడ్డం పెట్టుకొని అశోక్‌బాబు తమ స్వంత ప్రయోజనాలకు, ఎదుగుదలకు ఉపయోగించుకుంటున్నారన్న విమర్శలు న్నాయి. ఉద్యమం అంటూ పిలుపునివ్వడం..ఆఖరి సమయంలో మడం తిప్పడం ఆయనలో వున్న స్పెషాల్టీ. కేవలం ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో అటు ప్రభుత్వాన్ని, పెద్దలను సైతం తమవైపు మల్లించుకుంటున్న అశోక్‌బాబు, సామాజిక అంశాలు, తమ ఉద్యోగుల బాగోగులు కంటే స్వప్రయోజనాలకే పెద్దపీట వేస్తారన్న ఆరోపణలు వున్నాయి. విభజన సందర్భంగా పెద్ద ఎత్తున ఉద్యోగులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల ఆస్తులు సైతం వదులుకోవల్సి వచ్చింది. ముఖ్యంగా పలు శాఖల ఉద్యోగులకు భారీ నష్టం వాటిల్లింది. ఒక ఉద్యోగ సంఘం నేతగా కాకుండా రాజకీయ నాయకుడ్ని తలపించేలా వ్యవహరిస్తూ ఉద్యోగులను సైతం మభ్యపెట్టడం విచారకరం. ఆయన చేపడుతున్న ప్రతి ఆందోళన, ఉద్యమం వెనుక ఏదో ఒక స్వంత ప్రయోజనం దాగి వుంటుందన్న విమర్శలు లేకపోలేదు.వాస్తవంగా ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉద్యోగుల సంక్షేమానికి,అభివృద్ధికి చేసిన కృషి కూడా కానరావడం లేదు. ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు మేలైన కార్యక్రమాలు కూడా చేపట్టడలేదన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ స్కీంలో తగిన న్యాయం జరగడం లేదని తెలుస్తోంది. పెన్షన్ పొందే విషయంలో ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. నగదు నిల్వవుంచిన సంస్థలు సైతం తిరిగి ఇచ్చే విషయంలో జాప్యం తప్పడం లేదు. ఇలా అనేక సమస్యలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, వాటిని అశోక్‌బాబు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

తాజా ప్రకటనలో ఆంతర్యమేమిటి ?

తాజాగా అశోక్‌బాబు చేసిన ప్రకటన సర్వత్రా సంకోచింపచేస్తోంది. ఇటీవల ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన చట్టం అమలు అంశమై మళ్లీ పోరాటానికి సన్నద్ధం అవుతున్నట్టు ప్రకటించడం గమనార్హం. సమైక్యాంధ్ర తరహాలో ఈ ఉద్యమంలో కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించడం వెనుక అసలు రహస్యమేమై వుంటుందని పలువురు ఆరా తీస్తున్నారు. .వాస్తవంగా చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రయోజనాలు ఆశించి అశోక్‌బాబు ఉద్యమిస్తే ఆహ్వానించదగ్గ విషయమే కాని, ఈ ముసుగులో స్వంత లాభం చూసుకొని ఇటు ఉద్యోగులకు, అటు ప్రజలకు మభ్యపెడితే మాత్రం అశోక్‌ను ఈసారి ఎవరూ క్షమించరని పలువురు బాహాటంగానే పేర్కొంటుండడం విశేషం.

టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు వీరే

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షుడు కళా వెంకట్రావు, ఆర్థికమంత్రి యనమలతో భేటీ అయిన అనంతరం... చంద్రబాబు తుది నిర్ణయానికి వచ్చారు. ఈరోజు సాయంత్రం అభ్యర్థులకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది. చివరి నిమిషంలో సమీకరణాలు మారితే తప్ప... వీరిద్దరి పేర్లు దాదాపు ఖరారైనట్టేనని చెబుతున్నారు. రాజ్యసభ టికెట్ కోసం బీద మస్తాన్ రావు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే, వచ్చే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని, పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయనకు చంద్రబాబు సూచించారు. దీంతో, రాజ్యసభరేసు నుంచి ఆయన వెనక్కి తగ్గారు.

జగమే మాయ!



అందరూ మోడీలా వుండరు సార్.. మంచితనం, కృతజ్ఞత వున్న మాలాంటివాళ్ళే వుంటాం..!

వివేకవంతమైన పాలన

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలి. అన్నిటికన్నా ముఖ్యం ప్రోటోకాల్ పాటించాలి. అలాగని రాజకీయ నాయకులను దూరం చేసుకోకూడదు. వారడిగే అన్ని ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానం చెప్పాలి. ఇన్ని చేస్తేనే ఏ కార్యక్రమమైన విజయవంతం అవుతుంది. ఆపని విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చేసి చూపించారు. అన్ని వర్గాల వారిచేత శభాష్ అనిపించుకున్నారు,అందుకనే ఆయన ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా అన్ని వైపుల నుంచి సహాయ, సహకారాలు వెల్లువెత్తుతాయి. తాను బాధపడకుండా అలాగని ఇతరులను నొప్పించకుండా అందరినీ కలుపుకొని వెళుతూ కార్యక్రమాలను విజయం వైపు నడిపించగల వివేకవంతునిగా జాతీయస్థాయిలోనే ఒక విశిష్ట గుర్తింపును పొందారు. అంతేకాదు కలెక్టర్ చేపట్టిన కార్యక్రమాలకి జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఆయనకి ఓ ప్రత్యేక గుర్తింపు లభించిందంటే చేపట్టిన కార్యక్రమాల విలువ ఏమిటో చెప్పకనే చెప్పినట్లయ్యింది.

ప్రధాని ప్రశంస :

ముఖ్యమంత్రి ప్రశంసే విశేషమనుకుంటే.. విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఏకంగా భారతప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రశంసలే అందుకున్నారు. ప్రతివారం ప్రధానమంత్రి స్వయంగా పాల్గొనే మనసులో మాట (మన్‌కిబాత్) కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్‌ను మోదీ ప్రశంసించారు. అంతేకాదు జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో కూడా చోటు దక్కించుకున్నారు.ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం భావించిన మరుగుదొడ్ల నిర్మాణం కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి నుంచి అమలు చేసిన ఘనత జిల్లా కలెక్టర్‌దే. 100 గంటల్లో 10వేల మరుగుదొడ్లను సునాయాసంగా నిర్మించి 'దటీజ్ వివేక్' అని నిరూపించారు.

దిశానిర్దేశం :

యధారాజా.. తథాప్రజా అన్న ఆర్యోక్తి తెలిసిందే. అంటే రాజు ఎలాగుంటే ప్రజలు అలాగే నడుచుకుంటారు. జిల్లా అధికారి ఎలా ఉంటే అతని పర్యవేక్షణలోని ఇతర అధికారులు, ఉద్యోగులు అలాగే నడుచుకుంటారు. ఈ విషయంలో కూడా జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తన మార్కు పరిపాలనను అమలు చేసారు. అధికారులందరినీ సమన్వయ పరిచారు. శాఖలవారీగా దృష్టిసారించారు. సమయపాలన విషయంలో ఉద్యోగులందరికీ దిశానిర్దేశం చేశారు. దీంతో జిల్లాలో పరిపాలన కొలిక్కి వచ్చింది. ప్రగతిపాలనకు నాంది పలికింది.కార్యాలయాలు సకాలంలో తెరుచుకున్నాయి. అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులోకి వచ్చారు. వెనుకబడిన జిల్లాకు ఇంతకన్నా ఏంకావాలి. ఎక్కడ పనులు అక్కడ జరుగుతుంటే అభివృద్ధి జెర్రిగొడ్డులా పరిగెడుతుంది. కలెక్టర్‌గా వివేక్ యాదవ్ బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే విజయనగరంజిల్లా రూపురేఖలు మారిపోయాయి. రాష్ట్ర రాజకీయ పటంలో విజయనగరం జిల్లా ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించింది. ఇది గమనించిన రాష్ట్రానికి చెందిన కొందరు మంత్రులు వివేక్‌యాదవ్‌ను తమ జిల్లాకు రప్పించుకోవడం ద్వారా అక్కడ వెనుకబాటు తనాన్ని లేకుండా చేయాలని భావించడం గమనార్హం.

17న నీటి ప్రాజెక్టుల తీరుపై రౌండ్‌టేబుల్ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్‌లో నీటి పారుదల ప్రాజెక్టుల అమలు తీరుపై ఈ నెల 17న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జస్టిస్ వి.లక్ష్మణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పౌరగ్రంథాలయంలో జరగనున్న ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్.శర్మ, మాజీ చీఫ్ ఇంజినీర్ యు.నారాయణమూర్తిరాజు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఏపీలో చేపట్టిన ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవినీతి, జాప్యం, రాజకీయ జోక్యం, వ్యయం పెరుగుదల తదితర అంశాలపై చర్చ జరుతుందని ఆయన వెల్లడించారు.

విభజన హామీలు అమలు చేయాలి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నన్నపనేని రాజకుమారి

- ఏటీఎంల్లో నగదు కొరత నివారించాలి
- నాలుగేళ్లగా ఆంధ్రను మోసంచేసిన మోడీ
- కేంద్రంపై విరుచుకుపడ్డ నన్నపనేని రాజకుమారి

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
కేంద్రంప్రభుత్వం విభజన చట్టంలో అంశాలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం చేస్తుందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో దసపల్లా హోటల్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఏపీలో వున్న 2కోట్ల యాభై లక్షల మంది మహిళల తరపున మాట్లాడుతున్నానని వెల్లడించారు. విశాఖ నగరానికి కూడా తీవ్ర అన్యాయం చేస్తున్నారని, టీడీపీతో మిత్రపక్షంగా వుంటూ నాలుగేళ్ళుగా రాష్ట్రప్రయోజనాలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. నోట్లరద్దుతో పేదలు, సామాన్యులు అనేక ఇబ్బందులు పడ్డారని, నేటి వరకు కూడా ఇంకా ఏటీఎంలలో డబ్బులు లేకపోవడంతో మహిళలు అనేక కష్టాలు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సార్లు ఢిల్లీకి వెళ్ళారని కాని కేవలం విభజన చట్టంలో ఏ ఒక్క అంశం కూడా అమలు చేయడానికి కేంద్రం ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయకుండానే ప్రధాని మోడీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని విమర్శించారు. ఆంధ్రప్రజల మనోభావాలు పూర్తిగా దెబ్బతీసేవిధంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు. ఇటీవల కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో స్త్రీ శక్తి అవార్డులు అందజేశారని, కాని ఆంధ్రాకు చెందిన ఏ ఒక్కరికి కూడా చెందకపోవడం అన్యాయమన్నారు. మహిళల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత తనపై వుందన్నారు. కేంద్రం రాజరిక పాలన విడనాడి విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏటీఎంలలో నగదు కొరతను నివారించకపోతే బ్యాంకుల ఎదుట మహిళలతో ధర్నా చేయిస్తామని హెచ్చరించారు.

బీజేపీ కంటే కాంగ్రెస్ విధానాలు భేష్

మోడీ కంటే వాజ్‌పాయ్ నయం
టీడీపీ ఉపాధ్యక్షుడు నౌమన్


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నౌమన్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:
సోషలిజం, సెక్యులరిజం విదానలలో కాంగ్రెస్ పాలన ప్రస్తుత బీజేపీ పాలన కంటే ఎంతో మెరుగ్గా వుండేదని వాజ్‌పాయ్ ప్రధానిగా వున్నప్పుడు బీజేపీ పాలనలో ఇంతగా ఇబ్బందులు లేవని ప్రస్తుత మోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్, మైనార్టిల నేత డాక్టర్ నౌమన్ తెలిపారు. ఆదివారం స్థానిక హెటల్లో విశాఖ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యక్ష హోదాలో తొలిసారిగా నగరానికి విచ్చేసిన ఆయన్ని సన్మానించి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ విభజన చట్టంలో వున్న అతిసున్నితమైన అంశాలను నెరవేర్చమని గత నాలుగు సంవత్సరాలుగా 29సార్లు ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబును కనీసం కేంద్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరి బడ్జెట్ తర్వాత ఏపీ ప్రజలతో పాటు ముఖ్యమంత్రి కూడా పూర్తి నిరాశ చెంది కేంద్రమంత్రుల రాజీనామాల నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో బీజేపీ పాలన చేసిన వాజ్‌పాయ్ ప్రజల్ని ఇబ్బందులు పెట్టలేదని, కేవలం చంద్రబాబు మాటవిని మైనార్టీలంతా బీజేపీకి ఓటువెయ్యడం జరిగిందన్నారు. బూటకపుమాటలు చెప్పి, తిరుమల వెంకన్న సాక్షిగా ప్రమాణం చేసి ఇప్పుడు మోసంచేస్తున్న మోడీకి ప్రజలు తగినగుణపాఠం చెబుతారన్నారు. నోట్లరద్దు కారణంగా ఏటీఎంలు ఖాళీలై ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు దేశవ్యాప్తంగా ఏటీఎం సెక్యూరిటీ గార్డులు ఉపాది కోల్పోయారన్నారు. మాజీఎంఎల్‌ఏ రెహ్మాన్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాన్ని అప్పుడే పుట్టినబిడ్డతో పోల్చారు. ఉంకుబేషన్ మీద వున్న బిడ్డను బతికిస్తానని ఏపీకి వచ్చిహామీ ఇచ్చిన చీఫ్ పిడియాట్రిషన్ నరేంద్రమోడీ కాటికి పోయేవరకూ కళ్ళప్పగించి చూస్తున్నాడన్నారు. కాటికిపోకుండా కాపాడటానికి సాధారణ పిడియాట్రిషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా గరళంలో బాధలు దిగమింగుకుని ఇంకా ఏదోచేస్తారని కేంద్రంపై చివరి బడ్జెట్ వరకూ ఆశలు పెట్టుకుని మోసపోయిన చంద్రబాబు వెనుక మైనార్టీలంతా పూర్తి మద్దతుగా వుంటామన్నారు. రాజీనామాలను స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం దిగివచ్చి ఏపీకిచ్చిన విభజన హామీలు అమలుచేసేంతవరకూ సీఎంకు సహాయసహకారాలు అందిస్తామన్నారు. 1999 సంవత్సరంలో హరిబాబు గెలవడానికి, మొన్న ఎమ్మెల్సీగా మాదవ్ ఎన్నికవడానికి తన అధ్యక్షతన మైనార్టీలు ఓట్లువేసి గెలిపించారని గుర్తుచేశారు. ప్రజల మనోభావాలకనుగుణంగా నాయకులు పనిచెయ్యాలన్నారు. ఇచ్చినహామీలు నెరవేర్చాల్సిందిపోయి నీతిఅయోగ్, ఆర్థికసంఘం వంటివాటిపై నెపంతోసి తప్పించుకునే దోరణి కేంద్రం చేస్తుందన్నారు. అరుణ్‌జైట్లీ అహంకారపూరితంగా రక్షణ నిధులు కూడా అడిగేలావున్నారే అని ఏపీని ఎగతాళి చెయ్యడం తగదన్నారు. బడ్జెట్‌లో ఏపీని మరిచిపోవడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌రఫీ, రహమ్మతుల్లా బేగ్, వలీజాన్, అజీజ్‌బాషా, అన్వర్‌బాషా, విషాద్, కలేషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిడ్డీ పాఠశాల వార్షికోత్సవం


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్:
కిడ్డీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సిరిపురం దరి వున్న వుడా చిల్డ్రన్ థియేటర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పిల్లల్లో వున్న మేధాశక్తి ఐదేళ్ళలోపు చాలా చురుకుగా వుంటుందని, వాళ్ళలో వున్న సృజనాత్మతకను వెలికితీ సేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడాతా యన్నారు. పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో కూడా వుండాలని అన్నారు. మంచి విద్యాబోధన అందిస్తూ, పిల్లలకు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల మేనేజింగ్ డైరక్టర్ అండ్ ప్రిన్సిపాల్ కె. ధనలక్ష్మి మాట్లాడుతూ 3వ వార్షికోత్సవం జరుగుతందని, ఎల్‌కేజీ, యూకేజీ, విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు, స్కిట్స్ ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య నాగేశ్వరరావు

పోలియో చుక్కలు వేయించే చిన్నారులను కాపాడండి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్:
తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియోచుక్కలను వేయించి సమాజాన్ని పోలియోరహి తంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం రెండోవిడత పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చినవాల్తేరు ముఖ్య మంత్రి ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పోలియో చుక్కలను వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 28వ తేదీన మొదటివిడత పల్స్‌పోలియో కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 5సంవత్సరాలలోపు చిన్నారులు 4,55,184 మంది వున్నారన్నారు. వీరందరికీ తొలివిడతలో ఓరల్ పల్స్‌పోలియో వ్యాక్సిన్ వేశామన్నారు. రెండోవిడత కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి శతశాతం లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 3786 పోలియో కేంద్రాలు, 119 ట్రాన్సిట్ కేంద్రాలు, 168 మొబైల్ కేంద్రాల ద్వారా వ్యాక్సిన్ అందుబాటులో వుందామన్నారు. 15,144 మంది వేక్సినేటర్లు, 379 మంది పర్యవేక్షిక సిబ్బందిని నియ మించామన్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, విమానశ్రయా ల్లో ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 550 సమ స్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ వున్న సుమారు 15136 మంది చిన్నారులకు మొబైల్ కేంద్రాల ద్వారా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12, 13, 14 తేదీలలో ప్రతి ఇంటికీ సిబ్బంది వెళ్ళి వ్యాక్సిన్ వేయించని చిన్నారులకు వేయడం జరుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో డీఎంహెచ్‌వో రమేష్, ఇమ్యునైజేషన్ అధికారి జీవన్‌రాణి, డీపీఎంవోలు దేవి, కళ్యాణ్, ఈవైద్య కో ఆర్డి నేటర్ సుబ్బారావు,, డెమో శ్రీధర్, ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ ప్రవీణ్

అగ్నిబాధితులను ఆదుకొన్న టిఆర్‌ఆర్ ట్రస్టు


అగ్నిబాధితులకు సహకారం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

గాజువాక, న్యూస్ లీడర్
పేదలకున్న కష్టాలను తీర్చేందుకు మానవతా దృష్టితో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని టిఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు తిప్పల రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బాగంగా పెదగంట్యాడ మండలం ఉప్పర కాలనీలో జరిగిన అగ్ని ప్రమాధ బాధితులను సామాజిక భాద్యతలో బాగంగా సంస్ధ తరపున దుప్పట్లు, చీరలు, వివిధ వంట సామాగ్రితో పాటుగా బియ్యం బాధితులకు అందించారు. ఈ సందర్భంగా తిప్పల రమణారెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించి రోడ్డున పడ్డ బాధితుల కష్టాలు ఊహించనవిగా ఉంటాయని తెలిపారు. ప్రమాధాల్లో సర్వం కోల్పోయిన వారికి మేమున్నామంటూ సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, సంస్ధ మెంబర్లు , సంస్ధ ప్రతినిధులు, సభ్యులు, అగ్నిబాధితులు పాల్గోన్నారు.

హుద్‌హుద్ తుఫాను బాధితుల గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా


ప్రారంభిస్తున్న దృశ్యం

గాజువాక, న్యూస్ లీడర్
రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణ సంస్ధ ద్వారా 58వ వార్డు శని వాడలో నిర్మించిన 32 గృహాలను ఆదివారం స్ధానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించి లబ్ధిదారులకు అంకితం చేసారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో సంభవించిన పెను తుఫాన్ హుద్ హుద్‌ను ఎదుర్కోన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కిందని ఆయన తెలిపారు. విశాఖ ప్రజలు అల్లాడుతుంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా విశాఖలో ఉండి మరీ ప్రజలకు ధైర్యం చెప్పారని గుర్తు చేసారు. అసంఘటనలో ఇళ్ళు కోల్పోయిన వారికి పక్కా నివాసాలు ఏర్పాటు చేసేందుకు 153.60 లక్షలు వెచ్చించారని తెలిపారు. 35 సెంట్ల స్ధలంలో జి ప్లస్ 3 విధానంలో 32 గృహాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రతీ ఇంటికి నాలుగు లక్షలు వ్యయం కాగా ఎస్‌బిఎ క్రింద 12 వేలు, లబ్ధిదారుడు 10వేలు, జిఓఐ షేర్ క్రింద లక్షా యాభై వేలు, జిఓఎపి షేర్ క్రింద రెండులక్షల 28 వేల రూపాయలు వ్యయంతో నిర్మాంచడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో హుదూద్ బాధితులకు మరిన్ని గృహాలు మంజూరు కాబడ్డాయని వాటిని త్వరలో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ సంస్ధ అధికారులు, తెదెపా నేతలు బలిరెడ్డి నాగేశ్వరరావు, లేళ్ళ కోటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

మంగళగిరి సేవలు అభినందనీయం

'దళితోంమే దళిత్' పుస్తకావిష్కరణలో వక్తలు


పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఏఎస్ శర్మ

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
దళితుల్లో దళితులైన రెల్లికులాల వారి దుర్భల జీవితాలని వివరిస్తూ కవి మంగళగిరి ప్రసాదరావు కళ్ళకు కట్టినట్టుగా దళితోంమే దళిత్ పుస్తకాన్ని వ్రాసారని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ కొనియాడారు. విశాఖ పౌరగ్రంధాలయంలో ఆదివారం ఈ పుస్తక అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక పక్క సంఘసేవ చేస్తూనే మరోపక్క వారిబాదలను కార్మికుల కష్టాలపై ఎంతో విశీధకరించి రాయడం అభినందనీయమన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం డీన్ ఎండ్లూరి సుధాకర్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ లిపిలేని భాష కలిగిన రెల్లిల గురించి రాస్తున్న తొలి తెలుగు రెల్లి కవిగా అభివర్ణించారు. రెల్లీలు, పారిశుద్య కార్మికుల భాదలు అవమానలను హృదాయానికి అత్తుకునేలా వున్నాయని అన్నారు. ఈయన సాహిత్య కృషిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి జాషువా సాహితీ పురస్కార అవార్డును అందించి సత్కరించడం గర్వకారణమన్నారు. ఆచార్య చందుసుబ్బారావు మాట్లాడుతూ సమాజానికి నిస్వార్ధంగా రోడ్లూడుస్తూ, చెత్త లెత్తుతున్న రెల్లికులస్థుల గురించి ఏ సాహిత్యంలో కూడా ఎవరూ రాయలేదని అన్నారు. అటువంటి వారి గురించి రెల్లి సాహిత్య సాంస్కృతి వేదిక వారు రచనలు చేస్తూ సేవలు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం పుస్తక రచయిత మంగళగిరి ప్రసాదరావుకు పౌరసత్కారం చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎస్. ఉత్తమకుమార్, మీసాల గరునాధ్, ప్రేంబాబు, బి. గోవర్ధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చుక్కల మందు తప్పని సరిగా వేయించాలి


చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వంశీకృష్ణ

వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :
తూర్పునియోజక వర్గం 19వ వార్డు, రామ్‌నగర్‌లో పోలియో చుక్కల కార్యక్రమం తూర్పునియోజక వర్గం వైఎస్‌ఆర్ సీపీ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సక్కిళ్ల త్రినాథ్, యు. పైడిరాజు, బాలకేశవ్, ప్రకాశ్,బాల, అనీల్, కనకరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో నివారించడంలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శీతారాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
పోలియో నివారణలో తల్లిదండ్రులు కీలక పాత్ర వహించాల్సిన బాధ్యత ఉందని ఆంధ్రప్రదేశ్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం అన్నారు. పోలియో చుక్కల రెండవ విడత సందర్భంగా ఆదివారం మద్దిలపాలెం, కేఆర్‌ఎం కాలనీలో రామాలయంలో జరిగిన పోలియో చుక్కల మందు కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతు పోలియో వ్యాధి నివారణలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నాయని తల్లిదండ్రులు కూడా పిల్లలు వ్యాధుల భారిన పడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.సుబ్బలక్ష్మి, వార్డు అధ్యక్షుడు మొల్లి శంకర్, కార్యకర్త డి.జనని, కాలనీ పెద్దలు బి.దుర్గారావు, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు


పోలియో చుక్కలు వేస్తున్న గొండు శీతారం

ఘనంగా జాతీయ ట్రైథ్లాన్ పోటీలు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్:
ప్రస్తుత యువత చదువుతో పాటు క్రీడారంగంలో కూడా రాణించి జాతీయ అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలని ఏపీ స్పోర్ట్సు అండ్ యూత్ అడ్వాన్స్‌మెంట్ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ ఎల్‌వి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం బీచ్ ఆక్వాస్పోర్ట్సు కాంప్లెక్స్‌లో జాతీయ ట్రైథ్లాన్ ఫెడరేషన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైథ్లాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసీనియర్ నేషనల్ ట్రైథ్లాన్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన పోటీలను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్ర ప్రదేశ్‌లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం అభినం దనీయమన్నారు. జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలకు విశాఖ వేదికవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. సుమారు 21 రాష్ట్రాలనుంచి 93మంది అభ్యర్థులు ఈపోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. 19 సంవత్సరాల వయస్సుదాటిన అభ్యర్థులు సీనియర్లుగా పరిగణించబడతారన్నారు. 62మంది పురుషులు, 31మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారని, గెలుపొందిన అభ్యర్థులకు పురుష, మహిళ విభాగాల్లో ప్రథమ, ద్వితియ, తృతియ బహుమతులు, మెమోంటోలు, సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈజాతీయ పోటీల్లో గెలుపొందిన వారు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాదిస్తారన్నారు. ఏపీ ట్రైథ్లాన్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ట్రైథ్లాన్ అనగా ఒకేసారి మూడు విభాగాల్లో పాల్గొనాలని తెలిపారు. స్విమ్మింగ్, సైక్లింగ్, రన్నింగ్ విరామం లేకుండా పాల్గొనాలన్నారు. తెల్లవారు 5.30గం. నుంచి ఉదయం 10.30 గం.వరకూ జరిగే ఈపోటీల్లో ప్రతి అభ్యర్థి 15మీటర్ల స్విమ్మింగ్, 40కి.మీ సైక్లింగ్, 10కి.మీ రన్నింగ్‌లలో పాల్గొన్నారన్నారు. ఈకార్యక్రమం లో నగర పోలీస్‌కమీషనర్ యోగానంద్, దిఒలంపిక్ అసో సియేషన్ అధ్యక్షుడు టిఎస్‌ఆర్ ప్రసాద్, ఏపీట్రైథ్లాన్ అసోసి యేషన్ ఈసి అభ్యర్థి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


ట్రైథ్లాండ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం



పార్కును పునఃనిర్మించాలి

- సీహార్స్ జంక్షన్ ప్రభుత్వ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపనలో స్థానికులు ఆగ్రహం
- స్థానికేతర్లకు కేటాయించారంటూ ఆందోళన


వాసుపల్లి వాహనాన్ని అడ్డుకుంటున్న స్థానికులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
దక్షిణ నియోజకవర్గంలో సీహార్స్‌జంక్షన్ దరి ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళనిర్మాణ శంకుస్థాపన చేస్తున్న వాసుపల్లి వాహనాన్ని స్థానికులు అడ్డగించారు. ఆదివారం కుళ్ళిపాకలు స్థలంలో నిర్మించనున్న ఇళ్ళకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని స్థానికులు చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. శంకుస్థాపన అనంతరం స్థానికులుతో మాట్లాడకుండా వాహనం ఎక్కిపోయారు. దీనితో ఆగ్రహించిన స్థానికులు వాహనాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. కార్యలయానికి వస్తే మాట్లాడుతానని చెప్పి పోలిసుల సాయంతో అక్కడనుండి ఎమ్మెల్యే వెళ్ళిపోయారు. అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లి డౌన్ డౌన్..అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానికులు మీడియాతో మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ మురికివాడల్లో వున్న తమకు ఇళ్ళు కేటాయించకుండా ఇక్కడ వున్న పార్కు స్థలంలో పునఃనిర్మించకుండా ఎక్కడనుండో వచ్చిన వాళ్ళకి ఇళ్ళుకేటాయింపులు చేయడం దుర్మార్గమన్నారు.ఈ నిర్మాణం జరగనివ్వమని, ఇక్కడ వున్న స్థానికులుకు ఇళ్ళు కేటాయించాలని, ఆ స్థలంలో పార్కును పునఃనిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సుమారుగా ఈ స్థలంలో ఏడున్నర కోట్లు రూపాయాలతో జి ప్లస్ 3 నిర్మాణం జరగనుంది. ఇక్కడ వున్న పేదలు వాసుపల్లికి గుర్తురాలేదా అంటూ స్థానికులు విమర్శించారు. తమకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని తెలిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
సోమవారం 12-3-2018

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

బ.దశమి ప.11:15 వరకు
పూర్వాషాఢ ప. 9:22 వరకు
వర్జ్యం సా. 6:20 నుండి 8:09 వరకు
దు.ము. మ 12-24 నుండి 1-20 వరకు
పు.దు.ము. మ 2-50 నుండి 3-42 వరకు
రా.కా. ఉ. 7-28 నుండి 9-14 వరకు

అప్పుల నేరగాళ్లపై కొరడా!

బ్యాంకుల నుంచి భారీ మొత్తంలో అప్పులు తీసుకొని ఎగ్గొట్టి, మోసగించి విదేశాల పలాయనం చిత్తగిస్తున్న నేరగాళ్ల పని పట్టేందుకు చట్టం తీసుకురావాలని ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన బిల్లును గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదించింది. నిరుడు ఫిబ్రవరిలో బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించి, ఆ ఏడాది సెప్టెంబర్ నాటికే సిద్ధమై అతీ గతీ లేకుండా పడి ఉన్న బిల్లుకు ఇప్పుడు కదలిక రావడానికి గల కారణాలేమిటో అందరికీ తెలుసు. రూ. 11,400 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణం భళ్లున బద్దలయ్యాక ఈమధ్యకాలంలో వరసగా వెల్లడవు తున్న స్కాంలపై దేశ ప్రజల్లో కలవరం బయల్దేరింది. సహజంగానే ఈ వ్యవహారంపై విపక్షాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాలున్నాయి. అందువల్లే ఈ బిలుకు మోక్షం కలిగింది. కారణం ఏదైనా తక్షణం ఇలాంటి చట్టం రావలసి ఉన్నదని ఎవరైనా అనుకుంటారు. మన దేశంలో ఇప్పుడే కాదు.. దశాబ్దాలుగా బ్యాంకుల నుంచి అప్పు తీసు కోవడం, ఎగ్గొట్టడం, చివరకు దేశంనుంచి పరారు కావడం రివాజుగా మారింది. కొందరు ఎగవేతదార్లు ఇక్కడే బోర విరుచుకుని తిరుగుతు న్నారు. అన్నిటికన్నా ఘోరమైన విషయమేమంటే ఆ బాపతు వ్యక్తులకు రాజకీయ పార్టీలు టిక్కెట్లిచ్చి చట్టసభలకు పంపుతున్నాయి. మంత్రులుగా అందలమెక్కిస్తు న్నాయి. కనీసం ఎగ వేతదార్ల జాబితా బయటపెడితే జనంలో నగుబాటుపాలై బాకీలు చెల్లిస్తారను కుంటే ప్రభుత్వాలు ఆ పని చేయడం లేదు. సాక్షాత్తూ సుప్రీం కోర్టే ఆ మధ్య ఎగవేతదార్ల జాబితా విడుదల చేయడానికి మీకున్న అభ్యంతరమే మిటని అడి గితే... అలా ప్రకటిస్తే వారు మరింత మొండికేసే ప్రమాదం ఉన్నదని, బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడుతుందని జవాబొచ్చింది. రుణ ఎగవేతదార్ల జాబితా వెల్లడించాలని ఈమధ్యే అఖిల భారత బ్యాంకు అధికారుల సమాఖ్య(ఏఐబీఓసీ) రిజర్వు బ్యాంకును సవాలు చేసింది. అలాగే కేవలం 12,000 మంది రుణ ఎగవేతదార్లు వివిధ బ్యాంకుల నుంచి రూ. 1,60,256 కోట్లు కొల్లగొట్టారని క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(ఇండియా) లిమిటెడ్(సిబిల్) బయట పెట్టింది. అప్పులిచ్చి నష్టపోయిన బ్యాంకుల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులతోపాటు ప్రైవేటు బ్యాంకులు, సహకార బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు కూడా ఉన్నాయి. ఈ లెక్కంతా గత డిసెంబర్ 31 నాటిది. ఇందులో రూ. 25 లక్షలకు మించి కోటి రూపాయల్లోపు ఉన్న రుణాల విలువ రూ. 69,279 కోట్ల యితే... కోటి రూపాయలకు మించి ఎగ్గొట్టిన రుణాల విలువ రూ. 90,976 కోట్లు. సిబిల్ అడిగిన వివరాలకు జవాబిచ్చిన పబ్లిక్ రంగ బ్యాంకులు, అలహాబాద్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంకు, దేనా బ్యాంకు, యూనియన్ బ్యాంకు మాత్రమే. స్టేట్ బ్యాంకుతోపాటు మరికొన్ని ఇతర బ్యాంకులు వివరాలివ్వడానికి సిగ్గుపడినట్టున్నాయి. కనుక వాస్తవంగా ఎగ్గొట్టిన రుణాల విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సాధారణంగా బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను ఎగ్గొడుతున్నవారు వ్యాపారాల్లో దివాలా తీసినవారే అయి ఉంటారని అందరూ అనుకుంటారు. కానీ లాభార్జన గడిస్తూ ఉద్దేశ పూర్వకంగా రుణాల్ని ఎగవేసే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు పెరుగుతున్నారు. ఈమధ్య 'ఇండియా టుడే' చానల్ స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి వజ్రాల వ్యాపా రంలో ఉంటున్నవారు రుణాలెలా తీసుకుంటున్నారో బయటపెట్టింది. వజ్రాలు లేకుండా, వ్యాపారమే లేకుండా దొంగ కంపెనీలు పెట్టి కాగితాలపై గారడీ చేసి బ్యాంకుల నుంచి రుణాలెలా తీసుకోవచ్చునో ఆ ఆపరేషన్‌లో పలువురు వెల్లడిం చారు. అది చూస్తే ఈ దేశంలో ఇంకెంతమంది నీరవ్ మోదీలున్నారోనన్న బెంగ కలుగుతుంది. ఇప్పుడు ప్రవేశ పెట్టబోయే ఫ్యుజిటివ్ ఎకనమిక్ అఫెండర్స్ బిల్లు అప్పులు తీసుకుని పరారైన నేరగాళ్ల ఆస్తులన్నిటినీ జప్తు చేయడానికి వీలు కల్పిస్తుంది. అలా జప్తు చేసిన ఆస్తులను విక్రయించడానికి కూడా ప్రభుత్వానికి అధికారాన్నిస్తోంది. అయితే రూ. 100 కోట్లు, అంతకన్నా ఎక్కువ బకాయిపడి పరారైనవారికే దీన్ని వర్తింపజేస్తారు. అలాగే న్యాయస్థానాలు జారీచేసిన అరెస్టు వారెంట్‌నూ, విచా రణనూ తప్పించుకోవడానికి దేశం విడిచివెళ్లినవారిని 'పరారీలో ఉన్న నేరగాడి'గా భావిస్తారు. కోర్టు వారెంట్ జారీ చేసిన మరుక్షణం అలాంటివారు కొత్త చట్టం పరిధిలోకి వస్తారు. అయితే నిందితులు వారెంట్ జారీకి ముందే వెనక్కొస్తే ఈ చట్టం కింద చర్యలు ఆపేస్తారు. బ్యాంకులకు ఎగనామం పెట్టేవారి కోసం ఇప్పుడు చాలా చట్టాలున్నాయి. ఉద్దేశపూర్వక ఎగవేతదార్లను నిర్ధారించడం మొదలుకొని అలాంటివారి ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడం వరకూ వివిధ చర్యలను సూచించే చట్టాలు అమలు చేస్తున్నారు. అయితే ఎగవేతదార్లు దేశం విడిచి పరారైనప్పుడు ఈ చట్టాలు పెద్దగా ఉపయోగపడటం లేదు. అంతేగాక ఎగ్గొట్టిన రుణాలకు సమాన విలువగల ఆస్తుల్ని మాత్రమే ఈ చట్టాల కింద జప్తు చేసుకోవడానికి వీలవుతోంది. అందుకు భిన్నంగా ప్రతిపాదిత బిల్లు నేరగాళ్ల సమస్త ఆస్తుల్ని జప్తు చేసుకునేందుకు అధికారమిస్తోంది. అలాగే ఆ ఆస్తులపై మరెవరికీ హక్కు లేకుండా చేస్తోంది. దీంతోపాటు అవకతవకలకు పాల్పడే ఆడిటర్లపై చర్యల కోసం నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ(ఎన్ఎఫ్ఆర్ఏ) ఏర్పాటు చేయాలని కూడా కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. అయితే నేరగాళ్లు విదేశాల్లో పోగేసుకునే ఆస్తుల విషయంలో ఈ బిల్లు చేయగలిగిందేమీ లేదు. కనుక కఠినమైన చట్టాలు తీసుకురావాలన్న ఆలోచన మంచిదే అయినా... అసలు నేరమే జరగకుండా చూసే పటిష్టమైన తనిఖీ వ్యవస్థల్ని అమల్లోకి తీసుకురావల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే బ్యాంకింగ్ వ్యవస్థపైనా, ప్రభుత్వంపైనా పౌరుల్లో విశ్వాసం ఏర్పడుతుంది. అందు కోసం ఇంకేమి చేయాలో కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలి.

వాణిజ్య యుద్ధ మేఘాలు

సరిగ్గా వారం రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉక్కు, అల్యూమినియం దిగుమ తులపై సుంకాన్ని భారీగా పెంచా రు. దిగుమతి సుంకం ఉక్కు మీద 25శాతం, అల్యూమినియం మీద 10శాతం పెరిగింది. అయితే ఆ సుంకం జాతీయ భద్రతా కారణాల మూలంగా వేయటం జరిగిందనే ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. సాధారణంగా ఇటువంటి ప్రకటన యుద్ధ సమయంలోను లేక జాతీయ విపత్తుల కాలంలోను ఇవ్వటం జరుగుతుంది. ఇందుకు ప్రతిగా అమెరికా మిత్ర దేశాలైన కెనడా, యూరోపియన్ యూనియన్, జపాన్, దక్షిణ కొరియాలతోపాటు చైనా అనేక చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది.

దిగుమతి సుంకాలపై అంతిమంగా ఈ వారాంతంలో ట్రంప్ సంతకం చేయబోతున్నారు. అమెరికా మిత్రదేశాలు ఈ సుంకాలలో రాయితీలు ఇవ్వాలని వత్తిడి చేస్తున్నాయి. అయితే ప్రత్యేక వ్యాపారాలకు తప్ప దేశాలకు రాయితీలు ఇవ్వటం జరగదని అమెరికా వాణిజ్య, పారిశ్రామిక విధానానికి చెందిన విభాగం అధినేత పీటర్ నవర్రో అన్నారు.



ఇందుకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు జరిగినా దిగుమతులపై సుంకాలను విధించాలనే విధాన ప్రకటన ఒక చారిత్రక మలుపు అని చెప్పక తప్పదు. ఎందుకంటే అమెరికా వాణిజ్య విధానంలో నూతన వాణిజ్య సుంకాలకు జాతీయ భద్రత ఆధారమని ప్రకటించి ట్రంప్ అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ పరిమితులను దాటాడని ఫైనాన్షియల్ టైమ్స్ వ్యాఖ్యానించింది.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెట్టుబడిదారీ వ్యవస్థ భవితకే ప్రశ్నార్థకమైన అంతర్జాతీయ ఘర్షణలను నివారించటానికి అమెరికా చొరవతోనే ఏర్పడిన ఆర్థిక సంబంధాల వ్యవస్థ పతనం ట్రంప్ ప్రతిపాదిత వాణిజ్య యుద్ధ చర్యతో మొదలవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో జాతి రాజ్య ఆర్థిక చట్రాలు రాజీలేని శత్రు వైరుధ్యంలో ఉండటమే దీనికి కారణం. వివిధ దేశాల ఉత్పత్తుల మధ్య వ్యవస్థీకృత సహకారం నెలకొల్పటానికి బదులుగా యుద్ధంలో విజేతలయి ప్రపంచంపై ఆధిపత్యం చెలాయిస్తున్న దేశాలకు చెందిన పెట్టుబడిదారులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చెందిన వనరులను దోపిడీ చేయటంలోనే ఈ వైరుధ్యం ఉన్నది.

పెట్టుబడిదారీ మూలాలు గల పరస్పరం కలహించుకునే జాతి రాజ్యాలకు మధ్యగల వైరుధ్యం మరింత తీవ్రమై యుద్ధాలకు దారి తీస్తుంది. 1929లో వచ్చిన మహా మాంద్యం కాలంలో ఇలానే జరిగి రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసింది. ఇక్కడ గమనించ వలసిన విషయం ఏమంటే మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత కేవలం 20ఏండ్లకు రెండవ ప్రపంచ యుద్ధం మొదలయింది. అలా ప్రపంచ యుద్ధాలు జరగకుండా ఉండాలంటే ప్రపంచ స్థాయిలో ఒక స్థిరమైన ద్రవ్య వ్యవస్థ ఉండాలి. 1944లో అలా మొదలైందే బ్రెట్టాన్ వుడ్స్ అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థ. దీనితోపాటు 1947లో జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్(గాట్)ను స్థాపించారు. ఈ రెండు సంస్థల ఏర్పాటుకు అమెరికా చొరవ చూపింది.


అయితే ఈ ద్రవ్య వ్యవస్థ 1930వ దశకంలో చెలరేగిన సామ్రాజ్యవాద దేశాల శత్రు సంబంధాలను తిరిగి ఆవిర్భవించకుండా చేయగలిగింది. గానీ ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలోని మౌలిక వైరుధ్యాలను అధిగమించలేక పోయింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అత్యంత ప్రాబల్య ఆర్థికశక్తిగా ఎదిగిన అమెరికా ఆధిపత్యంపై అంతర్జాతీయ క్రమం (ఇంటర్నేషనల్ ఆర్డర్) ఆధారపడింది. అయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరం విస్తృతమైన ఆర్థికాభివృద్ధి జరగటంవల్ల జర్మనీ, జపాన్ దేశాలు బాగా పుంజుకుని అమెరికా ఆధిపత్యానికి గండికొట్టాయి. 1960వ దశకానికల్లా ఈ వైరుధ్యాలు అమెరికా విదేశీ మారక ద్రవ్య చెల్లింపుల ప్రతికూల శేషంలోను, అమెరికా వాణిజ్య లోటులోను కనపడటం మొదలయింది.

ఈ పరిస్థితి 1971లో అప్పటి అధ్యక్షుడు నిక్సన్ అమెరికా డాలరుకు బంగారం దన్నుగా ఉండే పద్ధతి తొలగించాడు. 1944లో నెలకొల్పబడిన అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థకు డాలరుకు బంగారం దన్నుగా ఉండటమే పునాది.

ఆ తరువాత కాలంలో పరస్పర సంబంధంలో వున్న రెండు ప్రక్రియలు కొనసాగాయి. మొదటిది, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ఉత్పత్తి ప్రక్రియలన్నీ ప్రపంచీకరణ ద్వారా ఐక్యమయ్యాయి. రెండవది, అమెరికా తన చారిత్రక విరోధులతోను, నూతన విరోధులు ముఖ్యంగా చైనాతో పోల్చినప్పుడు అమెరికా ప్రాబల్యం క్షీణించింది. ఈ నేపథ్యంలో దిగుమతులపై సుంకాలను విధించటం ద్వారా ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధాన్ని అర్థం చేసుకోవలసి ఉంటుంది. మహామాంద్యం తరువాత ఇటువంటి వాణిజ్య యుద్ధ వాతావరణాన్ని చూడలేదని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది.

ఈ వాణిజ్య యుద్ధ పర్యవసానం ఏమైనప్పటికీ ఇది కొనసాగుతుంది. ఎందుకంటే దీని మూలాలు అమెరికా అధ్యక్షుడి మానసిక ధోరణిలో లేవు. అవి పరిష్కారంలేని పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలోని వైరుధ్యాలలో ఉన్నాయి. ఇలా పరిష్కరింపజాలని వైరుధ్యాలుగల పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని అధిగమించే శక్తులు ఆవిర్భవించేదాకా ఈ అరాచకం కొనసాగుతూనే ఉంటుంది.

బుద్ధుడు సందేశాలు



ద్వేషం -ద్వేషం చేత చల్లారదు

ఒక రాత్రి రాజుగారికి శ్రావ్యమైన వేణు గానం వినిపించి, ఎవరా గానం చేస్తున్నదని ఆరా తీశాడు. గజశాలలో క్రొత్తగా చేరిన యువకుడు తన మధుర గానంతో మిమ్మల్ని ఆకట్టుకొన్నాడని భటులు వెల్లడించారు. అయితే అతడిని నా వద్దకు తీసుకొని రండి అని రాజు ఆదేశించగా భటులు దీర్ఘాయు వును రాజుగారి సమక్షంలో ప్రవేశపెట్టారు. అతని తెలివితేటలను కళా నైపుణ్యాన్ని చూసి ఆనందించిన రాజు, అతడిని తన సన్నిహిత భృత్యవర్గంలో చేర్చుకొన్నాడు. అతని కార్య చతురత, వినయ శీలత, వివేకం గమనించి రాజు అతడిని నమ్మకమైన అంతరంగికుడిగా చేసుకొన్నాడు. ఒక సారి బ్రహ్మదత్తుడు అడవిలో వేటకు వెళ్లాడు. మృగయా క్రీడలో వన సంచారం చేస్తుండగా పరివారానికి దూర మయ్యాడు. అతనితో దీర్ఘాయువు ఒక్కడే మిగిలాడు. అలసిపోయిన రాజు కొంత సేప టికి దీర్ఘాయువు ఒడిలో తలపెట్టుకొని నిద్రపోయాడు. అప్పుడు దీర్ఘాయువు ఇలా ఆలోచించసాగాడు. 'మనుష్యులు తమకు జరి గిన అపచారాలు ఎంతటివైనా క్షమించి వదిలి వేస్తారు గాని తాము స్వయంగా చేసిన తప్పి దాలను తేలికగా మరువలేరు. తాము బాధించ దలచుకొన్న వారిని వారి అంతు చూసే వరకు వదలరు. ఈ బ్రహ్మదత్తుడు మాకు ఇంతింత అనరాని అపకారం చేశాడు. మా రాజ్యాన్ని కాజేశాడు. మా తల్లిదండ్రులను నిర్దాక్షిణ్యంగా చంపివేశాడు. అటువంటి వాడి ప్రాణం ఇప్పుడు నా చేతుల్లో ఉంది.' ఇలా అనుకొని అతడు ఒరలో నుంచి కత్తిని బయటకు తీశాడు. ఇంతలో అతనికి తండ్రి ఇచ్చిన తుది సందేశం గుర్తుకు వచ్చింది. దూరదృష్టే వద్దు. హ్రస్వ దృష్టీ వద్దు. ద్వేషం ద్వేషం చేత చల్లారదు.

ద్వేషం లేకపోవడమే ద్వేషాన్ని శాంతింపజేస్తుంది.

తండ్రి చెప్పిన ఈ మాటలు స్ఫురితకరాగా ఖడ్గాన్ని తిరిగి ఒరలో పెట్టాడు. ఇంతలో రాజుగారు నిద్రలోంచి మేలుకొని గాభరాగా చూస్తుంటే "రాజా! ఎందుకలా భయపడుతు న్నారు" అని యువకుడు ప్రశ్నించాడు. రాజు గారు "నాదెప్పుడూ కలత నిద్రే. దీర్ఘాయువు కత్తి దూసి మీద పడబోతున్నట్టు కలలు వస్తాయి.

దిన ఫలాలు

సోమవారం -12-3-2018

మేషం: చేపట్టిన పనులలో పురోగతి సాధిస్తారు. ఇంటాబయటా సానుకూలంగా ఉంటుంది. సంఘంలో పేరుప్రతిష్టలు పెరుగుతాయి. విందువినోదాలలో పాల్గొంటారు.

వృషభం: ముఖ్య నిర్ణయాలలో తొందరపాటు తగదు. వివాదాలకు దూరంగా ఉండడం అన్నివిధాలా ఉత్తమం. బంధువులతో ఏర్పడిన స్థిరాస్తి వివాదాలు పరిష్కారం

మిథునం: దూరప్రాంతాల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

కర్కాటకం: కొత్త వ్యక్తులతో పరిచయమవుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

సింహం: చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవడంతో లబ్ధిపొందుతారు. కొత్తమిత్రులు పరిచయం వల్ల లబ్ది పొందుతారు.

కన్య: బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

తుల: చిన్ననాటి మిత్రులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు. చేపట్టిన పనులలో ఎదురైన ఆటంకాలు తొలగిపోతాయి.

వృశ్చికం: కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. నూతన వ్యాపారాలు చేపడతారు. చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆహ్వానాలు అందుకుంటారు.

ధనస్సు: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. వివాదాలకు దూరంగా ఉండడం ఉత్తమం. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం మంచిది.

మకరం: కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు.

కుంభం: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగిపోతాయి. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

మీనం: కొత్త ఉద్యోగాలలో చేరుతారు. చేపట్టిన పనులలో పురోగతి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

ఆరోగ్యం



బరువు తగ్గేందుకు ఉదయం లేవగానే...

బరువు తగ్గించడంలో బాడీ మెటబాలిజక్ రేటు(ఫ్యాట్ బర్నింగ్ (ప్రాసెస్) అత్యంత కీలకమైనది. ది యూనివర్శిటీ కాలేజ్ లండన్ నిర్వహించిన పరిశోధనల ప్రకారం కొన్ని అలవాట్ల ద్వారా బరువును అదుపులో ఉంచవచ్చు. ఇందుకోసం ఉదయం కొద్ది పాటి వ్యాయామం చేయడంతోపాటు ఆహారం తీసుకునే విషయంలో తగిన శ్రద్ధ వహించాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఉదయాన్నే చేయాల్సిన పనులు..

1. లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరు వెచ్చని నీరు తీసుకోవాలి. దీంతో శరీంలోని మాలిన్యాలు బయటకు వచ్చి, శరీరంలోని కొవ్వు తగ్గేందుకు దోహదపడుతుంది.

2. ప్రతీరోజూ ఉదయం 15 నుంచి 20 నిముషాల పాటు ఎండలో ఉండటం వలన మెటబాలిజం రేటు మెరుగుపడుతుంది. ఫలితంగా బరువు తగ్గేందుకు దారితీస్తుంది.

3. ప్రతీరోజూ ఉదయం 30 నిముషాల పాటు వాకింగ్ లేదా వ్యాయామం చేయడం వలన శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరుగుతుంది.

4. వ్యాయామం అనంతరం ఒక గ్లాసు నిమ్మరసం తాగండి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగు పడుతుంది.

5. ఉదయం టీ తీసుకునే సమయంలో దానికి బదులు గ్రీన్ టీ లేదా హెర్బల్ టీ తీసుకోండి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్యాట్ బర్నింగ్ ప్రాసెస్‌ను వేగవంతం చేస్తాయి.

6. ఉదయం కొద్దిసేపు మెడిటేషన్ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుంది.

చరిత్రలో మార్చి 12

1930: భారత స్వాతంత్ర్య ఉద్యమములో ప్రముఖ ఘట్టమైన దండి యాత్ర (200 మైళ్ళ దూరం) ప్రారంభమైంది.

1993: ముంబైలో బాంబు పేలుళ్ళు

1912 : జూలియట్ గార్డన్ లో గర్ల్ (బాలికల) స్కౌట్స్ ప్రారంభించారు.

1962: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రి గా దామోదరం సంజీవయ్య పదవీ విరమణ (11 జనవరి 1960 నుంచి 12 మార్చి 1962 వరకు).

2011: యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం

1937: శ్రీ భాష్యం విజయసారథి సంస్కృత బాషా పండితుడు, అమర భాషలో ఆధునికుడు, తెలంగాణ సంస్కృత వాచస్పతి జననం.

1962: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడవ ముఖ్యమంత్రి గా నీలం సంజీవ రెడ్డి ప్రమాణ స్వీకారం (12 మార్చి 1962 నుంచి 29 ఫిబ్రవరి 1964 వరకు). దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 - మే 8,1972) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి మరియు తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రములో, ఆంధ్ర రాష్ట్రములో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మరియు కేంద్ర ప్రభుత్వములో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించాడు. రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అవడము కూడా ఈయన ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రెసు పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కింది. సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14నకర్నూలు జిల్లా, కల్లూరు మండలములో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో ఒక దళిత కుటుంబములో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించాడు. ఐదుగురు పిల్లలున్న ఆ కుటుంబములో చివరివాడు సంజీవయ్య. ఆయన కుటుంబానికి సొంత భూమి లేకపోవడము వలన నేత పనిచేసి, కూలి చేసి జీవనము సాగించేవారు. సంజీవయ్య పుట్టిన మూడు రోజులకు తండ్రి మునెయ్య చనిపోగా కుటుంబము మేనమామతో పాలకుర్తికి తరలివెళ్లినది. అక్కడ సంజీవయ్య పశువులను కాసేవాడు. మూడు సంవత్సరాల తరువాత తిరిగి పెద్దపాడు చేరుకున్నారు. సంజీవయ్య అన్న చిన్నయ్య కుటుంబ పోషణ బాధ్యతలు స్వీకరించి సంజీవయ్యను బడికి పంపించాడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరాడు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో (ఎస్.ఎస్.ఎల్.సీ) జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడు.

శ్రీవేంకటేశ్వర వైభవము

అఖిల సత్త్వ దయైకసా గరుడై, ఆపత్సఖుడై ఆనం దాద్రియని పురాణ ప్రఖ్యాతికాంచి మానవులకు పరబ్రహ్మ దర్శనానందమును సమకూర్చు తిరుమల యందు, మానుషానందము ను,దేవానందమును, నిత్యానందమును కూడా ప్రదానము చేయ అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి సన్నిధానమున ప్రతి సంవత్సరము కార్తీక మాసమున పర్వమగు పూర్ణిమయందు ఆజ్ఞానాంధకారని వర్తకమగు పూర్ణిమయందు ఆజ్ఞానాంధకారనివర్తకమగు దీపోత్సవము జరుగును.

ఆ పర్వదినమున శ్రీ స్వామివారికి సాయంకాలారాధనములో తోమాల, అర్చనము నివేదనము జరిగి శ్రీ భాష్యకారులవారికి నివేదనము జరిగిన పిమ్మట పర్వదీపోత్సవము ప్రారంభమగును.

అంతట శ్రీవారి ప్రథమ ప్రాకారములో ఈశాన్యభాగమునయున్న పరిమళం అరయందు అధికారులు, జియ్యంగార్లు, ఏకాంగులు, పరిచారకులు అందరు సమావేశమయ్యెదరు.

అచ్చట అంతకు పూర్వమే పరిచారకులువచ్చి యేర్పాటుచేసి యున్న నెయ్యితోనిండి వత్తులుగల 35 కుంపట్లు 35 మూకుళ్ళు 30 అరకంచట్లు ఈ మొత్తము నూరు దీపపాత్రములయందును శ్రీ జియ్యంగార్లు దీపారాధనము చేసెదరు.

పిమ్మట జియ్యంగార్లు, పారుపత్యదారు ఇతర ఉద్యోగస్థులు, భక్తులు అందరు భక్తి శ్రద్ధలతో ఆ దీపపాత్రములను తీసుకుని, మంగళవాద్యములతో, పంచముఖాలతో వెండిబెత్తాలతో శ్వేతచ్ఛత్రములతో చామరములతో ఇతర మర్యాదలతో భక్తజనముతో ధ్వజప్రదక్షిణముగా విమాన ప్రదక్షిణముగా వచ్చి శ్రీవారి సన్నిధానమునకు వెళ్ళెదరు.

కార్తీక దీపోత్సవము



ఆలయమునందవకాశము లభించనివారు ఆస్థాన మండపము నందును పార్శ్వములయందును నిలుచుకొని అత్యుత్సాహముతో దర్శించుచుందురు.

శ్రీవార్ల సన్నిధానమున అర్చకులు పుణ్యావవాచనముచేసి ఆ దీపపాత్రములను శుద్ధియొనరించి, అయిదు దీపపాత్రములను క్రమముగా తీసుకుని, మంత్రములోను, దివ్యప్రబంధ పాశురములతోను శ్రీవారికి హారతి చేయుదురు.

పిమ్మట కుంపట్లు, మూకుళ్ళు, అరకంచట్లు ఈ క్రింద వివరించిన విధముగా ఆయా స్థానములయందు ఉంచెదరు.

దీపావళి దీపోత్సవము

శ్రియంపతియై, అవాప్తసమస్తకాముడై ఆశ్రిత జనరక్షణార్థము పరాహాద్రియని పురాణ ప్రఖ్యాతి గాంచిన తిరుమలయందు శ్రీ వరాహస్వామివారి సన్నిధానమునందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి సన్నిధానమున ప్రతి సంవత్సరము ఆశ్వయుజ బహుళామావాస్యా పర్వదినమున దీపావళి దీపోత్సవము జరుగును.

ఈ దినమున శ్రీస్వామివారికి సాయంకాలారాధనమునకు పూర్వముగా శ్రీవారి విమాన ప్రదక్షిణపార్శ్వములయందును, కల్యాణమండపమునందును, రంగమండపమునందును, ధ్వజస్తంభ పార్శ్వములయందు తండ్లు కట్టియు పడికావలి పార్శ్వములయందును ప్రమిదులు పెట్టి తైలముతో అనేకములైన దీపముల వెలిగించి ఆరాధించెదరు.

ఆ సమయమున దీపావళీనామము సార్థకమై శ్రీస్వామివారి సన్నిధానమందును శ్రీవరాహస్వామివారి సన్నిధానమందును అనేక దీపపంక్తులతో విరాజిల్లు నా అమావాస్యా పర్వము పూర్ణిమా పర్వముగా నుండుచటే, భక్తజనము పరమానందము నొందుదురు.

అనేకములగు ఆ దీపపంక్తుల యొక్క తేజః పుంజములచేత దేదీప్యమానముగా ప్రకాశించుచు శ్రీవరాహస్వామివారు నా సన్నిధానమునన్న తమ సన్నిధానమునందువలె దీపారాధనాది సర్వకైంకర్యములును చేయించుచూ తన మహోత్సవాన్తమునందు నా సన్నిధానమునకు వచ్చి అవభృథమును చేసుకొనుచూ తన కృతజ్ఞతను ప్రకటించుచున్నాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
సోమవారం 12-3-2018

12న వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఉదయం 10గంటలకు రామచంద్ర థియేటర్ వద్ద ఘనంగా నిర్వహించబడునని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు, ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ గురునాధరావు ముఖ్య అతిథిగా హాజవుతారని తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

పోలవరం ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలి

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయడం హర్షనీయం -మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పోలవరం సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఐదువేల కోట్ల రూపాయల నిధులను మాత్రమే మంజూరు చేసిందని ఇది చాలా అన్యాయమని మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం రింగురోడ్డులోగల కొణతాల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 500కోట్లు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 12వేల కోట్ల రూపాయలను ఇప్పటికి ఖర్చు చేసిందన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులను కేంద్రమే భరించవలసి ఉందన్నారు. అయినప్పటికీ తూతూ మంత్రంగా నిధులు మంజూరు చేయడం కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. ఈ ఏడాది పోలవరం పూర్తయే అవకాశాలు కనబడలేదని, 2021నాటికైనా పూర్తయితే సంతోషించవలసిన విషయమని ఆయన అన్నారు. ఎన్నికల ముందు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా విశాఖకు రైల్వేజోన్ ఇచ్చేందుకు ఎటువంటి అడ్డంకులు లేనప్పటికీ బీజేపీ ప్రభుత్వం విశాఖకు రైల్వేజోన్ ప్రకటించడంలో వైఫల్యం చెందిందన్నారు. ఒరిశా రాష్ట్రంతో ఇబ్బందులున్నాయని చెబుతున్నా బీజేపీ నాయకులు మాటలలో వాస్తవం లేదన్నారు. చట్ట ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన నిధులన్నింటిని తక్షణమే మంజూరు చేయాలని ఆయన కోరారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. సోమవారం నుంచి ప్రారంభనున్న పార్లమెంట్ సమావేశాలలో తెలుగుదేశం, వైఎస్సార్ సీపీ, కాంగ్రెస్‌పార్టీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి దేశంలోని అన్ని పార్టీల మద్దతును కూడగొట్టాలని మాజీ మంత్రి కొణతాల అన్నారు. 2018 - 2019 రాష్ట్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి 400కోట్ల రూపాయల నిధులను కేటాయించడం హర్షించదగ్గ విషయమని , ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో పాటు పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్‌లకు కలుపుకొని 820కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను త్వరితగతిన ప్రారంభించాలని, మిగిలిన పనులకు కూడా పరిపాలన ఆమోదాలు పొందే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. మొదటి దశలో లక్షా 38వేల 20ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఏప్రిల్ నాటికి పూర్తయి మే, జూన్ నెలనాటికి సాగునీరు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. దీని ద్వారా విశాఖజిల్లాకు పది టీఎంసీల నీరు వస్తుందని, విశాఖపట్నానికి మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ వలన రెండు లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, మన జిల్లాకు 50వేల ఎకరాలు, పోలవరం ఆయకట్టు నీరు ఇమ్మని కోరడం జరుగుతుందన్నారు. విశాఖజిల్లాకు వచ్చే పది టీఎంసీల నీటిని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం స్టోరేజ్ చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మలసాల కిశోర్, జెమ్మీలు, ఆదారి గణపతి అచ్చింనాయుడు, చదరం నాగేశ్వరరావు, పలకా రవి, న్యాయవాది పిళ్లా హర శ్రీనివాసరావు, రాపేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పసలేని... పల్స్ పోలియో

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం నిర్వహించిన రెండో విడత పల్స్‌పోలియో కార్యక్రమం తీరును పరిశీలిస్తే ఈ కార్యక్రమంపై అధికారుల చిత్తశుద్ధి ఏంటో అవగతమౌతుంది. జిల్లాలో 0 నుంచి 5 ఏళ్ల వయస్సు కలిగిన చిన్నారులకు పల్స్‌పోలియోచుక్కలు వేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా 3,729 బూత్‌లను, 19 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటుచేశారు. ఈమేరకు 4,47,193 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అధికారులు లక్ష్యంగా నిర్దేశించారు. ఇంతవరకు బాగానే వున్నా బూత్‌ల వద్ద ఏర్పాటుచేసిన వలంటీర్ల విషయంలో అధికారులు కాస్త కక్కుర్తిపడ్డారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా ఒక్కో పల్స్‌పోలియో బూత్ వద్ద నలుగుర్ని నియమించాల్సి వుంది. అయితే ఆయా బూత్‌ల వద్ద ఒక్కొక్కరికే ఏర్పాటుచేయడం గమనార్హం. ఒక్కో వలంటీర్‌కు రూ.75 చెల్లిస్తారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందచేయాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో పలువురు విద్యార్థులు, వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులను వలంటీర్లుగా ఏర్పాటుచేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బూత్‌వద్ద వుండి అటువైపుగా రాకపోకలు చేసేవారిలో చిన్న పిల్లలుంటే విధిగా పోలియోచుక్కలు వేయాల్సి వుంది. అయితే వారు ఆయా బూత్‌ల వద్ద వలంటీర్లు కొన్ని గంటలు పాటే వేచి వుండి ఆ తరువాత బూత్‌లను మూసివేసి వెళ్లిపోవడంతో పూర్తి స్థాయిలో ఆయా కేంద్రాలు పనిచేయడం లేదనే తెలుస్తోంది. నలుగురు సిబ్బందిని నియమించి వుంటే ఒకరిద్దరు అటు, ఇటుగా వెళ్లినా మిగతా సిబ్బంది సాయంత్రం వరకు బూత్‌ల వద్దే వుండి కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా దోహదపడే వారు. అయితే అధికారులు వలంటీర్లను పెంచితే వారికి పారితోషకం, టిఫిన్ , భోజనం ఖర్చులు అధికం అవుతాయని భావించి వలంటీర్లను కిట్టించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చునని భావించినట్లు తెలుస్తోంది. వాస్తవంగా ప్రభుత్వం నుండి పల్స్ పోలియో కార్యక్రమానికి కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తున్నారు. నిధులు సమృద్ధిగా వున్నప్పటికీ, వాటిని విరివిగా ఖర్చుచేసి అవసరమైన వలంటీర్లు, ఇతరత్ర ఖర్చులు చేసే వెసులుబాటు వున్నప్పటికీ, మరి అధికారులు ఏ ఉద్దేశ్యంతో ఇలా వ్యవహరించారన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఇక పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మిస్ అయితే వరుసుగా మూడు రోజులు పాటు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల్లో పోలియోచుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. ఇటు నగరంలోను, అటు రూరల్ జిల్లాలోను అన్ని ప్రాంతాల్లో పల్స్‌పోలియో కేంద్రాలకు బూత్‌లను ఏర్పాటుచేసినప్పటికీ, అవి పూర్తిస్థాయిలో సేవలు అందించలేవని అధికారులు ముందుగా భావించారేమో కాని, మూడు రోజులు పాటు సీఎం ఆరోగ్యకేంద్రాలకు వచ్చి పోలియో చుక్కలు వేసుకోవల్సిందిగా సూచించడం గమనార్హం. ఇక సీఎం ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది ప్రతి చిన్న విషయంలోను తెగ హడావిడీ చేస్తూ రోగులకు సైతం మూడు చెరువుల నీరు తాగిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు పల్స్‌పోలియో చుక్కలు వేయించేందుకు అక్కడకు వెళ్తే, వారు ఎలాంటి ఆంక్షలు విధిస్తారో ? అంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు ఆదివారం పల్స్‌పోలియోకార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించుకోని వారి కోసం ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసే కార్యక్రమానికి రంగం సిద్ధం చేశారు. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా 7,458 బృందాలను, 382 మంది సూపర్‌వైజర్లను నియమించినట్టు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 550 హైరిస్క్ ప్రాంతాలున్నట్టు అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వీరంతా వారికి కేటాయించిన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించగలరా అన్నది కూడా సందేహంగా వుంది. చాలీచాలని సిబ్బందితో పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడమంటే కాస్త అనుమానమేనని పలువురు పేర్కొంటున్నారు. పోలియో రహిత సమాజం కోసం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం అవుతూ చాలా వరకు మార్పు తెచ్చినప్పటికీ, ఇప్పుడు మళ్లీ అధికారులు తీరుతో "పోలియో "మహమ్మారి విస్తృతం అయ్యే అవకాశాలు లేకపోలేదని పలువురు హెచ్చరిస్తున్నారు.

నిధులు పక్కదోవ.. ?

"సందట్లో సడేమియా" అన్నట్టుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సైతం తమకు అనుకూలంగా పలువురు అధికారులు మలచుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి సంబంధించి ఇబ్బడిముబ్బడిగా నిధులు విడుదలచేయడాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అధికారులు దీన్ని పక్కదోవపట్టించే విధంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. అవసరమైన వలంటీర్లను ఏర్పాటుచేసి, కార్యక్రమాన్ని విస్తృతం చేసేందుకు పెద్ద ఎత్తున ఖర్చుచేసే వెసులుబాటు వున్నప్పటికీ, చాలీచాలని వలంటీర్లతోనే మొక్కుబడిగానే పల్స్‌పోలియో కేంద్రాలను ఏర్పాటుచేసి చేతులు దులుపుకోవడం ద్వారా నిధులు మిగుల్చుకోవచ్చునన్న భావనతో వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. కాకి లెక్కలతోనే నిధులు కైంకర్యం చేస్తూ, పసిపిల్లల భవిష్యత్తుతో కూడా ఆటలాడే అవినీతి అధికారులు వైద్యఆరోగ్యశాఖలో వున్నారంటూ పలువురు దుయ్యబడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయడంతోనే చేతులు దులుపుకోకుండా, సంబంధిత అధికారులు ఆయా జిల్లాల్లో ఏమేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారో? అన్నది సునిశిత పర్యవేక్షణ అవసరమని, లేదంటే నిధులు పక్కదోవపట్టడంతో పాటు, ప్రభుత్వ ఆశయానికి గండి పడే ప్రమాదం వుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీసాయి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రైల్వేస్టేషన్, ఆర్టీసి కాంప్లెక్స్, వన్‌టౌన్ పాత పోస్టాఫీసు తదితర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌పై ఉన్న పేద వాళ్లకు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్ అప్పారావు, సంస్థ ప్రతనిధులు చింతపల్లి పోతురాజు, గజపతిస్వామి, కోదండరావు, భానోజీరావు, ఎల్లాజీ, అప్పలకొండ, సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీవీకే స్కూల్ వార్షికోత్సవాలు



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 36 వార్డ్ దుర్గానగర్ బివి కే పాఠశాల 47వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు 43వార్డు టీడీపీ అధ్యక్షుడు శరగడం రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నప్పటి నుండి బాల బాలికలలో నైపుణ్యతను గుర్తించి విద్యార్థుల మానసిక స్థితిని ఉన్నత శిఖరాలు ఎదుగుదలకు తల్లిదండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలోచింపజేశాయి. అనంతరము గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనకాపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జిగా ఐఆర్ గంగాధర్



నియామకపు పత్రం అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జిగా ఐఆర్ గంగాధర్‌ను నియమించనున్నట్లు డీసీసీ ఉపాధ్యక్షులు కేఎస్‌ఏ రామయ్యనాయుడు తెలిపారు. ఆదివారం ఉదయం బోయిన లక్ష్మి కళ్యాణమండపంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పసుపులేటి బాలరాజు గంగాధర్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారని అన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలకు, విధానాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కత్తెర శ్రీధర్, డీవీ కృష్ణారావు, కోరిబిల్లి హరి, తుట్టా రమణ, వెలుగుల బాబూరావు, ఎగ్గాడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మురికివాడలులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా: గణబాబు



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: మురికివాడలులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఈమేరకు జివిఎంసి 42వ వార్డు పరిధి గౌరీనగర్ మురికివాడ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన జిపల్స్ శ్రీ ఇంటి నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే గణబాబు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్ళ నుండి ఈ కాలనీ వాసులు మురికివాడల్లో నివసిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ నివాసం, మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గృహ నిర్మాణాలు జరుగుతాయని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఈ ప్రాంతములో ఏళ్ల తరబడి నుండి తాత్కాలిక షెడ్లలో నివాసముంటూ ఇబ్బందులు పడిటువంటి కాలనీవాసులకు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అధునిక వసతులతో, మరిన్ని సదుపాయాలతో ఈ నిర్మాణాలను టాటా గ్రూపు వారికీ ప్రభుత్వం ఇచ్చిందఅన్నారు. కార్యక్రమంలో జివిఎంసి జోన్-4 కమిషనర్ రమణమూర్తి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టిబాబు, టిడిపి వార్డు అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు, కార్యదర్శి బలభద్రరాజు, నగర టిడిపి కార్యదర్శి వాసుదేవరావు చౌదరి, శరత్ చంద్రన్‌బాబు, సుబ్బారావు చౌదరి రమణమ్మ జన్మభూమి కమిటీ సభ్యులు, టాటా గ్రూపు డిజిఎం అజ్జా శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ మేనేజర్ ఎన్ఎస్ఎస్ ఫణి కుమార్, సైట్ ఇంజినీర్ బండారి శ్రీనివాసరావు, మహిళలు, స్థానికులు సంఖ్యలో పాల్గొన్నారు.

మార్కెట్ స్థలానికి భూమిపూజ



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 36 వార్డు గవర కంచరపాలెం మార్కెట్ స్థలానికి భూమిపూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి గణబాబు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భూమిపూజ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నో ఏళ్లగా ఈ మార్కెట్ యార్డు అభివృద్ధి నోచుకోని విధంగా ఇరువైపులా ట్రాఫిక్ సమస్యతో వ్యాపారులు సతమతమవుతున్నారని ఆయన గుర్తుచేశారు. సుమారు 200 మంది పైగా ఈ మార్కెట్ స్థలం నమ్ముకుని వ్యాపారం చేస్తున్నారని ఆయన తెలిపారు. 6నెలల వ్యవధిలో ఈ నిర్మాణాలు గ్రామాభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మాణాలు త్వరితగతిన చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు శరగడం రాజశేఖర్, సంఘ అధ్యక్షుడు గోవింద్ గణేష్, రంజిత్, కార్యదర్శి బుద్ధ గణేష్, కోశాధికారి కాళ్ల వాసు, ఉపాధ్యక్షుడు కాళ్ల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కాళ్ల లక్ష్మీపతి, తనిఖీదారు పెంటకోట శివ, కార్యవర్గ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

తెలుగు తమ్ముళ్లు హెచ్చరిక



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: మచ్చలేని నాయకుడుగా రాజకీయ కుటుంబాల నుంచి వచ్చిన గాయకుడు తాత సదరం అప్పలనాయుడు, తండ్రి దివంగతనేత మాజీ ఎంపి పెతకంశెట్టి అప్పల నర్సింహలాంటి నాయకుల కుటుంబంలో నుంచి వచ్చిన గొప్పనాయకుడు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించి ఏ ప్లస్ ర్యాంక్ సంపాదించిన ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబుపై మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ తప్పుడు ఆరోపణలు చేయడం, ధర్నాలు చేయడంపై 66, 67, 68 వార్డు తెలుగు తమ్ముళ్లు హెచ్చరించారు. ఎన్‌ఏడీ కొత్తరోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి, కంచరపాలెం రైల్వే కష్టాలు, ఎన్ఎస్‌టీఎల్ ప్రధాన మార్గం క్లీరెన్సు వేలాది ఎన్టీఆర్ గృహాలు, పేదలు వేలాది పట్టాలు, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండి పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెట్టిన ఎమ్మెల్యే పనితీరు చూసి ఓర్వలేక వచ్చే ఎన్నికల్లో అయన్ని ఏమి చేయలేనన్న భావనతో చిన్న ఉద్యోగి అయిన వీఆర్వో అవినీతికి చిక్కితే ఆ సమస్యను పెద్దదిగా చూపి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించేందుకు నానా రకాలుగా మీరు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు నమ్మించి పనిచేసే ఎమ్మెల్యేపై నిందారోపణలు చేసిన మీకు రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎ-1 నిందితుడు పార్టీలో జార్కొండోలో సిబిఐ విచారణ ఎదుర్కొంటున్న నాయకులా ఎమ్మెల్యే గణబాబును విమర్శించేది అంటూ వైసిపి నాయకులపై మండిపడ్డారు. సాధారణ ఉద్యోగి వీఆర్వో ఫోన్ కాల్‌ని ఆసరాగా తీసుకొని లేనిపోని నిందారోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్‌కుమార్, బొమ్మిడి రమణ, దాడి వెంకటరమేష్, పిడుగు మంగలక్ష్మి, నందవరపు సోములు, మరడా ప్రదీప్, మూర్తి పట్నాయిక్, ఒరుపల్లి గోవిందమ్మ, బొడ్డేటి ఉమా, దొడ్డి చంద్రశేఖర్, దాడి సురేష్, కనకకుమార్, అండిబోయిన శ్రీను, రఘు, వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

67 వార్డులో రక్తదాన శిబిరం



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 67 వార్డు బుచ్చిరాజుపాలెం నిరాశ్రయుల కేంద్రం వద్ద రక్తదాన శిబిరం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం యూత్ ఫర్ బెటర్ ఇండియా ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ సంస్థ ఇప్పటి వరకు కొన్ని పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని చైల్డ్ బగ్గింగ్, రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్, ట్రాఫిక్ ఎవేర్నెస్, స్వరాజ్య యాత్ర కార్యక్రమాలను సంస్థ ఫౌండర్ జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త సోషల్ వర్కర్ భూషణం, మాస్టర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సప్తవాహన సేవలు ఆవిష్కరణ



సప్తవాహన సేవలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పీలా దంపతులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని దేమునిగుమ్మం శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో శ్రీవారి సప్తవాహన సేవలను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులచే ఆవిష్కరించారు. పెద్దశేష వాహనం, సింహ వాహనం, కల్పతరువు వాహనం, చంద్రప్రభ వాహనం, హనుమంత వాహనం, సూర్యప్రభ వాహనం, గరుడ వాహనంలను ఎమ్మెల్యే దంపతులు ఆవిష్కరించారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికి వేదా మండపం ప్రదక్షిణ చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో టీఎస్ఎస్ శర్మ, ధర్మకర్తలు సూరే సతీష్‌కుమార్, బూడిద అప్పారావు, రీసు అప్పలదారి, పీలా అచ్యుత రామారావు, కొణతాల గణేష్, కూరాకుల భారతి, అర్చకులు పులకండం గిరిబాబు, పులకండం విజయబాబు, భక్తులు పాల్గొన్నారు.


కుక్కల బెడదను నివారించాలని ప్రదర్శన



ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని కుక్కల బెడదను నివారించాలని కోరుతూ అనకాపల్లి ప్రజా రాజకీయ వేదిక నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు మాట్లాడుతూ అనకాపల్లి జోనల్ పరిధిలో కుక్కలు విపరీతంగా పెరిగి, జనావాసాల మధ్య గుంపుగుంపులుగా సంచరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. జోనల్ అధికారులు వెంటనే స్పందించి కుక్కల బెడదను తగ్గించేటట్లు కార్యాచరణ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక సభ్యులు మళ్ల చక్రవర్తి, కొవ్వాడ వాసు, అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆళ్ల ప్రవీణ్, సభ్యులు సంబంధం మోహన్, మజ్జి సురేంద్రలు పాల్గొన్నారు.

41 వార్డులో పల్స్ పోలియో



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 41 వార్డు ఆశావనిపాలెం, ఐటీఐ జంక్షన్, ఊర్వసి కూడలి, తదితర ప్రాంతాలలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం జరిగింది. నిండు జీవితానికి ప్రతి ఒక్కరూ ఒకటి నుండి ఐదు సంవత్సరాల్లోపు బాలబాలికలు తప్పనిసరిగా ఈ పోలి చుక్కలు వేసుకోవాలని వార్డు టిడిపి నాయకులు పెంటకోట అజయ్‌బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు స్థానికులు మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.



33వ వార్డు సాక్షి మహాగణపతి ఆలయ వీధిలో ఆదివారం వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి అళ్ల శివగణేష్ చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. - న్యూస్‌లీడర్, విశాఖపట్నం

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే వైసీపీ విమర్శలు: ఎమ్మెల్యే గణబాబు



ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్: వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు పి గణబాబు అన్నారు. ఈ మేరకు స్థానిక జీవిఎంసి 42 వార్డులో గౌరీనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక మళ్ల విజయప్రసాద్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. శాసనసభ్యుడిగా ముందు ఆయనతో పరిచయం ఉందని ఆయన మంచి వ్యక్తిని, స్నేహితుడని ఆయన అన్నారు. అయితే గతంలో మీరు నియోజకవర్గంలో శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ప్రజలకు మీరు ఏ విధమైన అభివృద్ధి చేశారో ప్రజలకే తెలుసన్నారు. ఒక రాజకీయ దురుద్దేశంతో ఎదుటి వారిపై బురద జల్లి లబ్ధి పొందడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీ అడ్వైజర్‌గా ప్రశాంత్ కిషోర్ నియమించి విశాఖ నగరాన్ని సర్వే చేయించిన నైపథ్యంలో ప్రజలు అధికంగా టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని ఆ సర్వే లోనే తేలిందని తెలిపారు. చంద్రబాబు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరడంతో ప్రజలే త్వరలో మీకు బుద్ధి చెబుతారన్నారు. ఎన్నో ఏళ్ల నుండి నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని ప్రాజెక్టులను పూర్తిచేశామని తెలిపారు. ముఖ్యంగా కంచరపాలెం రామ్మూర్తి పంతులుపేట ఆంధ్ర పాత్రే నిర్మాణం ఎన్‌ఏడి ఫ్లై ఓవర్, గోపాలపట్నం 30 పడకల ఆస్పత్రి, స్కూళ్ల అభివృద్ధి, చంద్రన్న బీమా, పట్టాల పంపిణీ, గెడ్డల ఆధునీకరణ ఇలా పలు నిర్మాణాలు మా నియోజకవర్గం హయాంలోనే పూర్తి చేసామని పేర్కొన్నారు. అవకాశాలు అనేవి సందర్భాన్ని బట్టి వస్తాయని అంతేగాని ఎదుటివారిపై బురదజల్లి లబ్ధి పొందితే అవకాశాలు రావని ఆయన గుర్తుచేశారు. అవినీతికి తావులేకుండా బయోమెట్రిక్ విధానం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు, కార్యదర్శి బలభద్రరాజు, భోగినేని సుబ్బారావుచౌదరి, శరత్ చంద్రన్‌బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసి 49 వార్డులో ఆదివారం 49 వార్డు తెలుగుదేశం పార్టీ అ ధ్యక్షుడు మజ్జి సోమేశ్ పోలియో కేంద్రం వద్ద 5 సంవత్సరాలు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలులోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అది మీ పిల్లలకు అంగవైకల్యాన్ని రాకుండా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 49వ వార్డు టీడీపీ మహిళా అధ్యక్షురాలు ఎస్.శ్రీలక్ష్మి, పొలిరెడ్డి పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

14న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తుదారుల పరిశీలన

విజయనగరం,న్యూస్‌లీడర్ : ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను ఈనెల 14న పరిశీలిస్తామని జ ఇల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈనెల 14న ఒరిజినల్ ధ్రువపత్రాలు, గెజిటెడ్ అధికారితో ధృవీకరించబడిన జెరాక్స్ కాపీలతో కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మెరిట్ లిస్టు ఆధారంగా అభ్యర్థులను పార దర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. అభ్యర్థులకు పంపిన ఆహ్వానం ప్రకారం హాజరు కావాలన్నారు. మెరిట్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు.

తల్లిదండ్రులు పిల్లలను ప్రేమతో పెంచాలి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమతో జాగ్రత్తగా పెంచాల్సిన బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. దీనదయాళపురం ప్రభుత్వ బాలుర గృహంలో సాథీ , బాలుర సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) సంయుక్తంగా నిర్వహించిన ఫ్యామిలీ రీ యూనియన్ ఎండ్ క్యాంప్ క్లోజింగ్ శర్మనీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గల పలు రాష్ట్రాల నుండి బాలురు రకరకాల కారణాలతో ఇంట్లో చెప్పకుండా పారిపోయి రైళ్లలోను, బస్సులలోను వస్తున్నా రని,వారిని చైల్డ్ ప్రొటక్షన్ ఫోర్స్ వారు తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ బాలుర గృహంలో చేర్పించి వారి తల్లి దండ్రుల ఆచూకీని తెలుసుకొని తిరిగి వారికి అప్పగించడం అనేది ఎంతో హర్షించదగిన విషయమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు తృప్తిగా ఉందన్నారు. ఎన్‌జి.ఒ ఆర్గనైజేషన్ సభ్యులు, స్టేక్ హోల్డర్స్ , మీడియా అందరం కలసి పనిచేయడం వలన పిల్లలు వారి తల్లిదండ్రుల వద్దకు చేరుకో గలుగుతున్నారన్నారు. రైల్వే చైల్డ్ ప్రొటక్షన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రఖీబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లోడీసీపీ ఫకీరప్ప సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ శ్యామలారాణి సాథీ ఆర్గనైజేషన్ ప్రతినిధి జాన్‌ఫీటర్ సూపరింటెండెంట్ కె.వీరయ్య, సాథీ ఆర్గనైజేషన్ కౌన్సిలర్ సుజాతా, మహేందర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు ప్రశాంతంగా జరిగాయి. ఏడవ స్థాయీ సంఘ సమావేశాలకు పలు శాఖ అధికారులు హాజరై ఆయా శాఖల పరంగా అమలుచేస్తున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. జిల్లా పరిషత్ చైర్ పెర్సన్ లాలం భవాని భాస్కర్ అధ్యక్షతన ఒకటి, రెండు, నాలుగు, ఆరు, ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు జరుగగా, ఉపాధ్యక్షులు కె.అప్పారావు అధ్యక్షతన మూడవ స్థాయి సంఘ సమావేశం, దేవరాపల్లి జెడ్పీటీసీ. సభ్యురాలు జి.వరలక్ష్మీ అధ్యక్షతన ఐదవ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. జిల్లా పరిషత్ చైర్‌పెర్సన్ లాలం భవానీ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ప్రణాళిక, ఆర్థిక విషయాల స్థాయీ సంఘ సమావేశంలో శాసన మండలి


సమావేశాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని

సభ్యులు పప్పల చలపతిరావు, జి.మాడుగుల జెడ్పీటీసీ సభ్యులు ఎస్.ఆదినారాయణ విద్యుత్ శాఖ పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. అంతకు ముందు జరిగిన స్థాయీ సంఘ సమావేశాల్లో జిల్లా పరిషత్ చైర్‌పెర్సన్ లాలం భవానీ భాస్కర్ మాట్లాడుతూ దారిద్ర్యనిర్మూలనా, మౌలిక వసతులకల్పన కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు పర్చాలని సంబంధింత శాఖ అధికారులను ఆదేశించారు. ఆరవ స్థాయీ సంఘ అధ్యక్షురాలు కశింకోట జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.కాసులమ్మ సమావేశానికి హాజరుకాకపోయినప్పటికీ కోరం సరిపోయినందున ఈ సమావేశం కూడా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు లాలం భవానీ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఎస్‌సీ, బీసీ, వికలాంగులు, యువత, మైనారిటీ సంక్షేమానికి ఉద్దేశించబడిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు పర్చాలన్నారు.

ఆకట్టుకున్న అన్నమాచార్య సంకీర్తనలు


అన్నమాచార్య కీర్తనలు ఆలపిస్తున్న గాయని నిఖిత శ్రీవల్లి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ అన్నమయ్య పదకోకిల డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్‌రోడ్డులో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. నగరానికి చెందిన ప్రముఖ గాయని కుమారి కె.నిఖిత శ్రీవల్లి అన్నమాచార్య సంకీర్తనలు మధురంగా గానం చేసి భక్తుల మన్ననలు పొందారు. ఈ సంకీర్తన కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యవహరించగా మృదంగంపై పి.కామేష్, తాళంపై యమ్.వెంకట రాజశేఖర్‌లు సహకరించారు. సంకీర్తనా కార్యక్రమానికి ముందు సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్. మూర్తి, ఎ.అన్నపూర్ణ, ప్రోగ్రామ్ కన్వీనర్‌గా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్.వి.రాజశేఖర్, కో-కన్వీనర్లుగా ఆచార్య కె.మురళీకృష్ణ, జె.సోమయాజులు వ్యవహరించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం మేనేజర్ కె.పవన్‌కుమార్ ఆచార్య, నగరానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై సంకీర్తనా కార్యక్రమాన్ని వీక్షించారు

ఆన్‌లైన్ వినియోగదారుల

సేవలపై అవగాహన సదస్సు


ప్రసంగిస్తున్న కాండ్రేగుల వెంకటరమణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆన్‌లైన్లో కొనుగోలు చేసిన వస్తు సేవల్లో లోపాలుంటే దాన్ని అమ్మిన సంస్థ, వ్యక్తిపై ఎక్కడైనా కేసు వేయవచ్చని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల వారోత్సవాలు ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా యువజన సర్వీసుల శాఖ సమావేశం హాలులో 'డిజిటల్ లావాదేవీలు-వినియోగదారుల హక్కుల రక్షణ' అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వస్తువుల సరఫరాలో తేడాలు, వస్తువుల్లో నాణ్యతా లోపం వంటి సమస్యలతో సతమతమయ్యే ఆన్‌లైన్ వినియోగదారులకు జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇచ్చిన తీర్పు అండగా నిలుస్తుందన్నారు. సమావేశంలో వినియోగదారుల సంఘాల ప్రతిని ధులు పి.కె. లింగేశ్వరావు, బోగి నరసింహమూర్తి (విశాఖపట్నం), వి.ధర్మయ్య (అరుకువేలీ), కొర్రా సీతారాం (డుంబ్రిగుడ), కె.సూర్యనా రాయణ (రావికమతం), ఎం.ఆనందరావు (భీమిలి), కె.విలియమ్స్ (పాడేరు), బి.జగ్గఅప్పారావు (మునగపాక), కె.చంద్రరావు (చోడవరం), పి.చిట్టిబా బు (చింతపల్లి), ఇంకా జిల్లా నలుమూలల నుంచి వినియోగ దారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు కోసం ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం చెప్పటిన స్వచ్ఛ సర్వేక్షన్- 2018 లో మహా విశాఖ నగర పాలక సంస్థ కి మొదటి స్థానం దక్కాలని కోరుకుంటూ జీవీఎంసీ. పౌరుగు సేవల విధానంలో పని చేస్తున్న కం ప్యూటర్ ఆపరేటర్స్ అందరూ సంపత్ వినా యుకుని ఆలయం వద్ద , రామకృష్ణా బీచ్ రోడ్డులో గల కాళీమాత మందిరం వద్ద కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పౌరుగు సేవల విధానం లో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్స్, ప్రెసిడెంట్ సన్నయ్య పాత్రుడు, జనరల్ సెక్రటరీ మోహన్ కుమార్ అప్పపాటి, వాసుదేవరావు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో నగర కాంగ్రెస్ నేతల నినాదాలు


రఘువీరారెడ్డి సారథ్యంలో నినాదాలు చేస్తున్న నగర కాంగ్రెస్ నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి సారథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో గత మూడు రోజులుగా ఆందోళన నిర్వహించి ఆఖరి రోజు చలో పార్లమెంట్‌లో భాగంగా పార్లమెంట్ స్ట్రీట్‌లో వెళ్తున్నప్పుడు ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి రెండు బస్సులలో నాయకులను, కార్యక ర్తలను తరలించగా మూడో బస్సులో కూడా నాయకులను, కార్యకర్తలను తరలిస్తున్నప్పుడు పోలీసులు అరెస్టు చేసి మందిర్‌మార్గ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, వేగి వెంకటేష్, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు భగత్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్ రామారావు, యండాడ ప్రాంత నాయకుడు ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సురక్షత అందరి బాధ్యత



ఆరిలోవ, న్యూస్‌లీడర్ ఆరిలోవలో 8 ప్రభుత్వరంగ ఇంధన సంస్థల ఆధ్వర్యంలో నెలకొల్పిన స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో 47వ జాతీయ సురక్షా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా, హైడ్రోకార్బన్ సెక్టర్ స్కిల్ కౌన్సిల్ వారు ఇండియాలోనే ప్రప్రథమంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 'శిక్షకులకు శిక్షణ' కార్యక్రమంలో పాల్గొంటున్న 30 మందికి సురక్షతా అవగాహన పెంపొందించే విధంగా పెట్రోలియం పరిశ్రమలలో సురక్షతా అవసరం, ప్రస్తుత వ్యవస్థ, ప్రమాదాలు కలిగే కారణాలు, వాటిని నివారించడం, ఎదుర్కొనడం లాంటి విషయాలపై హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, బ్లాక్ ఆయిల్ టెర్మినల్ కు చెందిన నిపుణులు సూచనలు అందించారు. తొందరపాటు, దుందుడుకుతనం, నిర్లక్ష్యం వలన ఎంతో ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ఆర్థిక వ్యవస్థ కునారిల్లుతోందని, యువత సురక్షతా విధానాలను తప్పక పాటించాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న దండపత్ అభ్యర్థించారు.క్రీడా ప్రాంగణంలో నిజమైన మంటలను ఏర్పరచి వివిధ అగ్ని మాపక పరికరాల తో వాటిని ఎదుర్కొనే సాధనను ప్రతి ఒక్కరిచే చేయించా రు.వ్యాసరచన, స్లోగన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో 400 మంది శిక్షణార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే ప్రశంసలు

గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : సంక్షేమానికి, వ్యవసాయానికి గృహ నిర్మాణానికే కాకుండా ప్రజలందరూ మెచ్చుకునేలా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి యనమల రామ కృష్ణుడుకి ముందుగా అభినందనలని విశాఖ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడు తూ 8సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత యనమల రామకృష్ణుడికే దక్కిం దన్నారు. ఆయన కొనియాడారు.

గిరిజన జాతి నిరక్షించేందుకు బాగస్వాములు కావాలి

సీతంపేట న్యూస్‌లీడర్. గిరిజన జాతి ని రక్షించేందుకుఅందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర జేఏసీ నాయకులు బిడ్డక తేజేశ్వరావు పిలిపినిచ్చారు.శనివారంసీతంపేటలో సామాజి భవనంలో గిరిజన ఉద్యోగులతో అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గత 68రోజుల నుండే బోయ,వాల్మీకి కులాలు వారిని ఎస్టీ జాబితాలో చేర్చవద్దు అంటూ ఐటీడీఏ ప్రధానగేటు వద్ద నిరాహార దీక్ష చేస్తున్ననేటికీ ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపానపోలేదని మండిపడ్డారు .శాసనసభ తీర్మానాన్ని వెనక్కి తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతూ ఉంటుందని ఆయన తెలిపారు

రూ.60లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఈఈ నర్సింగరావు, తదితరులు


గోపాలపట్నం, న్యూస్‌లీడర్ : జీవీఎంసీ పరిధిలో గల 66వ వార్డు నాగేంద్ర కాలనీలో వున్న 16రోడ్లకు రూ.60లక్షల వ్యయంతో నిర్మితమౌతున్న సీసీ రోడ్లకు ఈఈ నర్సింగరావు శంకుస్థాపన చేసారు. ఈ కార్య క్రమంలో టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి విజక్‌కుమార్, నగర టీడీపీ కార్యదర్శి దాడి వెంకటరమేష్, డీఈ భాస్కరరావు, ఏఈ అర్చన తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు కృషి ఈ ప్రాంతం ప్రజలు మరువలేరన్నారు. అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దొడ్డి చంద్రశేఖర్, కాంట్రాక్టర్ బొడ్డేటిశ్రీనివాసారావు తదితరులు పాల్గొన్నారు.


రూ.65 లక్షలతో సెక్టార్-1, ఎంవీపీ కాలనీ అమ్మ హాస్పిటల్ నుంచి టీవీఎస్ మోటార్స్ వరకు డ్రయిన్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చోడే వెంకట పట్టాభిరామ్, కాళ్ళశంకర్, బుగతసత్యనారాయణ పాల్గొన్నారు
– న్యూస్‌లీడర్,విశాఖపట్నం.

ఐన్‌టీఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విజయకేతనం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దేశవ్యాప్తంగా 3నుంచి 10వ తరగతి విద్యార్థులకు జరిగిన ఐన్‌టీఎస్‌ఓ పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించిందని స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీచైన త్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బీఎస్‌రావు అభినందించారు.

మహిళలను కాపాడే బాధ్యత అందరిది : నన్నపనేని


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నన్నపనేని రాజకుమారి

గాజువా, న్యూస్‌లీడర్ : సమాజంలో అణచివేతకు గురౌతున్న మహిళలను కాపాడుకునే బాధ్యత మనందరిపైన వుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన మహిళల భద్రత-సాధికారత అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు గురవుతున్న ఎందరో మహిళలను కాపాడల్సిన బాధ్యత మనందరిపైన వుందన్నారు. సరైన ఆలోచనలు, చర్యలతో మన జీవితాలను సమతుల్యతతో నడిపించుకోవాలన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరావులు, డీన్స్ హరిగోవిందరావు, కె. మధుసూదనరావు, అధ్యాపకులు అధికసంఖ్యలో విద్యార్థులు, పాల్గొన్నారు.

మత్స్యకారులు జాగ్రత్తలు పాటించి వేట చేయాలి

శాసనమండలి సభ్యురాలు సంధ్యారాణి


బీమా చెక్కు అందజేస్తున్న సంధ్యారాణి, భంజ్‌దేవ్

పాచిపెంట, న్యూస్‌లీడర్ : పెద్దగెడ్డ జలాశయంలో చేపలు వేటలో తగిన జాగ్రత్తలు, మెలకువలు పాటించి గిరిజన మత్స్యకారులు వ్యవహరించాలని శాసనమండలి సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి కోరారు. పాచిపెంట మండలం పద్మాపురం పంచాయతీ ఎర్రోడ్డువలస గిరిజన గ్రామంలో ప్రమాద భీమా పథకం కింద మంజూరైన చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామానికి చెందిన మత్స్యకారుడు పెద్దగెడ్డ జలాశయంలో చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందిన విషయం గురించి ప్రమాద భామా పథకం కింద ఆర్థిక సహాయం మృతుని భార్య బత్తుల లక్ష్మికి అందజేశారు. రూ.2 లక్షల చెక్కును మత్స్యశాఖకు చెందిన బీమా పథకం కింద మంజూరు కాగా స్థానిక మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు ఎస్.కొండలరావుతో పాటు గిరిజన మత్స్యకారులు సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సాలూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డి.మురళి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చెప్పిందొకటి చేసిందొకటి

లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి


సమావేశంలో మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జీ

బొబ్బిలి,న్యూస్‌లీడర్ : 2018-19 సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్‌లో విజయనగరం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని బడ్జెట్‌లో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టిబాబ్జీ అన్నారు. శనివారం బొబ్బిలిలో విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో 10 లక్షల ఎకరాలపై చిలుకు వ్యవసాయ భూమి ఉందని కేవలం 4.62 లక్షల ఎకరాలకు మాత్రమే నీటిపారుదల సౌకర్యం ఉందని తోటపల్లి, వెంగళరాయ, ఒట్టిగెడ్డ, పారాని, తాటిపూడి, డెంకాడ పెద్దగెడ్డ ఆంధ్రల నుండి 108 వేల ఎకరాలకు నీరు అందుతుందని తోటపల్లి కార్యప్రాజెక్టు గజపతినగరం కాల్వ, జంఝావతి, వెంగళరాయసాగర్ పొడిగింపు, ఆంధ్ర అదనపు ఆయకట్టు తారకరామతీర్థసాగర్ నుండి 1,35 వేల ఎకరాలకు నీరు అందే అవసరం ఉందని పెండింగ్‌లో ఉన్న ఆరు ప్రాజెక్టులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చెయ్యలేదని అన్నారు. విజయనగరం జిల్లాలో మూతపడ్డ పరిశ్రమల కోసం, చేనేత కార్మికుల కోసం, పర్యాటక రంగం కోసం ఎటువంటి కేటాయింపులు లేవని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు మొండిచేయి చూపించారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు దామోదర్, పాపారావు, ప్రభాకర్, ధనుంజయ్, లక్ష్మి పాల్గొన్నారు.

మోడల్ ఆసెట్‌కు విశేష స్పందన

నరసన్నపేట,న్యూస్‌లీడర్ స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో విజయనగరం మహారాజా పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ ఆసెట్ కు విశేష స్పందన లభించింది . సుమారు 200 పైగా విద్యార్థులు వివిధ సబ్జె క్టులపై నిర్వహించిన పరీక్షలకు హాజరయ్యారు . ఆంధ్రయూనివర్సిటీలో పిజి ప్రవేశాల కోసం ప్రతీ ఏడాది నిర్వహించే అసెట్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కలిగించటం కోసం ఈ తరహా నమూనా పరీక్షా నిర్వహించినట్టు కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్ తెలిపారు .ఈ పరీక్షకు హాజరు కావటంతో తమకు అసెట్ పై ఉన్న అనుమానాలు నివృత్తి అయ్యాయని విద్యార్థులు అభిప్రాయపడ్డారు . ఇందులో ఎంఆర్ కళాశాల అధ్యాపకులు , పద్మావతి డిగ్రీ కళాశాల పరీక్షల నిర్వహణాధికారి జయకృష్ణ , మన్మధరావు పాల్గొన్నారు.

చుక్కలు మందుతో చక్కని ఆరోగ్యం


చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న చిట్టిబాబు

నరసన్నపేట,న్యూస్‌లీడర్–: చుక్కలు మందుతో చక్కని ఆరోగ్యనిస్తుందని సర్పంచ్ గొద్దు.చిట్టిబాబు అన్నారు.ఆయన స్థానిక గ్రామ పంచాయితీ కళామండపంపై పల్స్‌పోలీయో కేంద్రంలో చుక్కల మందు వేసి ప్రారంభించారు.దీని వలన చిన్నాపిల్లలు ఆరోగ్యవంతంగా కన్పిస్తున్నారని చిట్టిబాబు తెలిపారు.మండలంలో సుమారుగా మాకివలస పిహెచ్‌సిలో 20, ఉర్లాం పిఎచ్‌సిలో13 పల్స్‌పోలీయో కేంద్రలలో ఉండగా మాకివలస పిహెచ్‌సిలో 3 వేల మంది ఉర్లాం పిహెచ్‌సి కేంద్రంలో 2000 మంది పైగా చుక్కల మందును వినియోగించుకుంటున్నారని ఎంపిపి శిమ్మ పార్వతమ్మ తెలిపారు.ఆమె మాకివలసలో ప్రారంబించగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మబుగాంలో చుక్కలు మందు వేసి ప్రారంబించారు. పల్స్‌పోలీయో కేంద్రాలలో ప్రతి ఒక్క చిన్నారులకు చుక్కలు మందు వేయించుకోవలని రమణమూర్తి చెప్పారు.ఈ కార్యక్రమంలో హెల్త శాఖ సూఫర్ వైజర్ నాగ భూషనరావు,వార్డు సభ్యులు సరిపల్లి సరళమధు,ఎఎన్ఎం క్రిష్ణవేణి,అంగన్ వాడి సిబ్బంది కొర్ని,పార్వతి,ముద్దాడ,పుణ్యవతి పాల్గున్నారు.

టెక్కలిలో...


టెక్కలి ఏరియా ఆసుపత్రిలో

టెక్కలి మండలంలో పిల్లలు పోలియో బారినుండి కాపాడు కోవాలని స్థానిక టెక్కలి ఏరియా ఆసుపత్రి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన ఎమ్ పి పి మట్ట సుందరమ్మ పురుషోత్తం లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పిల్లల కి పోలియో చుక్కలు వేయించాలి పొలియ రహిత భారతదేశం గా తీర్చిదిద్దాలని ,అందుకోసం, ప్రతీ అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో డ్రాప్ వేయించాలని పిలుపు నిచ్చారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
సాహిత్యం

నీ భావాలకు విలువనిచ్చే వారు,
నిన్ను ప్రేమించేవారు,
నీ పట్ల శ్రద్ధ వహించే వారినెపుడూ అశ్రద్ధ చేయకండి...
ఏదో ఒక రోజు మీకర్థమవుతుంది..
రంగురాళ్ళకై వెతుకుతూ
చేతిలో ఉన్న వజ్రాన్ని దూరం చేసుకున్నామని!!!



విశాఖపట్నం సోమవారం 12-3-2018

విద్యా విశాల

గుర్తుంచుకుందాం, ఒక పుస్తకం, ఒక కలం, ఒక విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడు, ప్రపంచాన్ని మార్చగలరు అంటుందొక మంచి మాట. కేంద్ర విద్యా సంస్థలో దశాబ్దాల అనుభవంలో, విశాలాక్షి గారు విద్యార్థినీ విద్యార్థుల వికసిస్తున్న ఎన్నో బాల్య పుస్తకాలను చూశారు, పలకరిస్తూ, వాటిని ప్రేమగా చదివారు, కొన్ని పేజీల్లో తానే అక్షరాలు రాశారు. ఆలోచనలు నింపారు, అమ్మ మనసు, తల్లి నేలపై నిండైన ప్రేమ, అమ్మనుడి పై అపేక్ష, ఒక ఉపాధ్యాయ వృత్తిలోని వారికి, వారు ఆడైనా, మగయినా, సహజ ఆభరణాలుగా భాసిస్తాయి. ఈ మూడూ లక్షణాలూ బలంగా కల వ్యక్తిత్వం విశాలాక్షి గారిది.

వారి మనసు నిండా పిల్లలే. వారికి మంచిబుద్ధులు నేర్పాలి అన్న తపనే. అదే, మన చేతుల్లో ఉన్న ఈ చిన్ని పుస్తకం. మన పిల్లలకు మనం కానుక ఇవ్వదగ్గది. మంచి మార్కులతో పరీక్ష పాస్ అయినప్పుడో, వారి పుట్టిన రోజు నాడో, మనం పిల్లలకూ, పిల్లలు, తోటి పిల్లలకూ ఇవ్వదగ్గ, వారిలో వారు పంచుకోదగ్గ స్ఫూర్తి ఈ కవితల్లో, గీతాల్లో, రంగరించి అందించారు కవయిత్రి.

పాఠశాల, నల్ల బల్ల, నేస్తాలూ, మాస్టార్లూ, టీచర్లూ, ఇది పిల్లలు ఎరిగే తొలి సమాజం. కాలం చెక్కిన శిల్పాలుగా తరాల విద్యార్థులను ప్రయోజనకర మానవులుగా రూపొందించే స్కూల్ ఒక హ్యూమన్ ఇంజనీరింగ్ వ్యవస్థ. ఇందులో, శ్రద్ధ, ఆసక్తి, వాత్సల్యం, ప్రోత్సాహం, ప్రతి పాఠం వెనుకనా, ప్రతి ఉపాధ్యాయుడి బోధనలో ఉంటాయి. వాటివల్లనే, ఎప్పటిలాగే ఇవాళ కూడా లోకం విశాల జన హితం తమ లక్ష్యంగా పురోగామిస్తున్నది. వెనుకకు లాగే శక్తులకు, ఎదురునిలిచే శక్తి, సంయమనం, ఓరిమి, ఓపిక, నేర్పేది ఉపాధ్యాయ శ్రేణులే. వారిని



గౌరవించడం, వారిని కాపాడుకోవడం, బాధ్యత గల సమాజపు కర్తవ్యం.

విశాలాక్షి గారు ఈ పుస్తకం ద్వారా, "గురవే సర్వ లోకానాం" అన్న పూనికకు, ప్రార్థనకు, అక్షర రూపం ఇచ్చి బాలల కవయిత్రిగా మార్గ దర్శకత్వ బాధ్యత స్వీకరించారు. ఈ మంచి రచనల ద్వారా, మంచి పాఠాలు, ఎక్కడెక్కడి తెలుగు బాల బాలికలు నేర్చుకుని, జాతి ఉన్నతికి తమ అభ్యున్నతికి, ఆటలు, పాటలు, చదువుల ద్వారా కృషి చేయాలన్నది ఆమె ఆకాంక్ష. ఈ చిన్ని దీపం వెలిగించినందుకు, కవయిత్రి అభినందనీయురాలు.

-జగధాత్రి

సహస్ర నిరసనల సహదేవ స్వరం



సహదేవరావు మాస్టారు ఇహలోకపు కవి. ఎవరైనా "పరం" మాటెత్తినా, ఆ పరం ఏదో మనకే తెలుసును అన్నట్టు మాట్లాడినా, మాస్టారి వద్ద "మంగళాస్నానాలు" తప్పవు. పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి గారి కృషి పై పి. హెచ్.డి. సాధించడం వలన, ఆ అగ్ని అంశ వీరిలో కొట్టొచ్చినట్టుంది, వారిని అభిమానించే వారికి ప్రబల పరిచయంలోకి వస్తుంది. నిత్య సమాజ చింతన తో , సాహిత్యం ద్వారా సంఘంలో అత్యధికుల జీవితాలను కేవలం తమకు ఉపయోగ వస్తువులుగా వాడుకునే , దురాశ ముదిరిన పరిస్థితులంటే వారికి తగని విరోధం. ఈ విరోధం వారి మాటల్లో, సభల్లో ప్రసంగాల్లో, వారి రచనల్లో, ఆయుధ తీక్షణతతో ప్రసారం, ప్రహారం జరుగుతుంటాయి. మహాభారతంలో సహదేవుడికి అందరికన్నా కించిత్ ఎక్కువ జ్ఞానం ఉందని కథలు ఉన్నాయి. అది ఎలా వచ్చిందో వివరించే కథలూ ఉన్నాయి. అలా మన సహదేవునికి సదాగ్రహం, కవి పేరు గల వారికి ఉండాల్సినంత పాళ్ల లోనే ఉండడం వల్లనే, వారి రచనా పూర్వక అభిశంసన విన్న సమాజం ఆలోచనలో పడుతుంది. అయితే, అలా పడ్డానని ఒప్పుకోదు అంతే.


మాకు గురు స్థానీయులు మాస్టారు. బరంపురంలో మా అందర్నీ పద్దెనిమిదేళ్ళ యువకులుగా చూసిన నాటికే, మాస్టారు సిటీ హై స్కూల్ లో అధ్యాపక వృత్తిలో ఉన్నారు. ఆ ఊరి పిల్లలకు ఎన్ని ఏళ్ళ గానో ప్రత్యక్ష గురువు. అక్కడి సాహిత్య వాతావరణంలో విలువైన కోకిల వలె కాలం గడిపిన పుప్పల లక్ష్మణరావుగారి వద్ద ప్రపంచ సాహిత్య చరిత్ర గతి, , వికాసం సాహిత్య వేదికలో ఎన్నో సామాజిక విశేషాలు, సాహిత్య దృష్టి నేర్చుకున్న ప్రతిభావంతమైన వారిలో ఒకరు. సహదేవరావు మాస్టారి కవిత్వంలో సమాజం గురించే ఎక్కువగా ఉంటుంది అని చెప్పడం వారికి గల ఒక సహజ సంస్కారం గురించి చెప్పడమే. వారి మనసు లోని ఆలోచనలే, మాటలే మా మనసుల్లోనూ ఉంటాయి అని చెప్పడం, వారికి మేము ఎంతతో ఆత్మీయాంశ గల వారమో కొంత చెప్తుంది.

మాస్టారి రచనలో చిత్తశుద్ధి, ఆత్మస్థైర్యం దండిగా ఉన్నాయి. అది వారి జీవ లక్షణం. "చిత్త శుద్ధి లేని నాడు చిరుదీపం మొరాయిస్తుంది, ఆత్మస్థైర్యం లేని నాడు అగ్గిపుల్ల హరాయిస్తుంది" అని చులాగ్గా ఒక కవితలో తేల్చి చెప్పగల స్పష్టత వారి సొంతం. శ్రీ శ్రీ "ఋక్కులు" నుంచి తెచ్చుకున్న నేపథ్యంతో, ఒక అక్షరం కలిపి ఈ కొన్ని దజన్ల కవితలను "చురుక్కులు" చేశారు మాస్టారు. సామాజిక భ్రష్టాచారాల పట్ల, కవికి గల అభ్యంతరం కవిత్వ స్థాయికి ఎదిగి, సరళంగా ఒదిగి వారి రచనలో నిలిచింది. ఈ కవితలను మనకు అందిస్తూ వారే, కొన్ని విభాగాలు చేశారు, "సామాజికం". "భావ చిత్రం""విషాదం" "ఆత్మీయం""రాజకీయం" అంటూ ఉప విభాగ శీర్షికలు పెట్టారు. విశాఖ పై చక్కని గీతాలు రాశారు హుద్ హుద్ విలయానికి కు చలించి ప్రకృతిని పట్టించుకోని ని మన నగర పాలికల తీరు ఎలా ఉన్నదో నిష్ఠుర స్వరం వినిపించారు. విశాఖ పై గీతాల వారసత్వం శ్రీరంగం నారాయణ బాబు నుంచి ఉన్నది. ఒక రాత్రి గీతం శ్రీ శ్రీ గారిది విశాఖలో సాగరతీరాన జరిగిన రచనే. శివరామయ్య మాస్టారి బడి మీద ఆరుద్ర రాసిన గీతాలు ఉన్నాయి. "వాల్తేరులో వాన" మానేపల్లి సత్యనారాయణ గారి ప్రసిద్ధ గీతం. ఆ కోవలో సహదేవరావు మాస్టారు కూడా విశాఖ పై రెండు మూడు మంచి కవితలు, నేటి దుస్థితికి దురపిల్లుతూ చెప్పినవి, విశాఖ నిసర్గ సౌందర్యాలను చిత్రణ చేసినవీ కూడా ఉన్నాయి. ఊయల మెద కవితా చెప్పిన్నా ఎవరి ఊయల ఏదో ఎరిగి, చరిత్ర ఊయల గతిని ప్రస్తావించగల కవి , సహదేవరావు గారు.

కళింగాంధ్ర కవోష్ణ చైతన్య జ్వాల, సామాజిక అనుకంప కలిగి ఉండి , నాకేమిటి అనుకోకుండా, సమాజానికేమిటి అని ప్రశ్నించే వివేక చార్వాక స్వరం సహదేవరావు మాస్టారిది. ప్రజా ప్రయోజన సాధన ఉద్యమంలో వారు అగ్రగామి. వారి మాట పదును, వర్తనం రుజువు. అభ్యంతరం ఆప్త గాథత. ఆదర్శం అరుణ పరాగం. ప్రతి కవిత, ఈ సమాజం మారితే బాగుండునని తలపోసే, అగ్రహ భార్గవుడి అక్షరమే. పద కుఠారమే. సహదేవరావు గారి కవిత్వం ఏ విషయంలోనీ అతి అక్కరలేని మానవ సున్నితత్వాలను , సమంజస భావనలను, సుహృద్భావ ప్రవర్తనలను కోరే ఒక సామాన్యుడి కామన. దానికి సహస్ర నిరసనలు తెలుసు. రాజులనే రంకెల ఎద్దులు తొక్కుకుంటూ, అడ్డదిడ్డంగా పడి మేస్తూ వెళ్లిపోయాక కూడా, చిందర వందర చేశాక కూడా, సామాన్యుల తరాలు గడ్డి మైదానాల వలె చిరంజీవులుగా ఉన్నారు. చరిత్రను తిరగరాయడం,వారి నిత్య కృత్యం.

కాలం ఎప్పుడూ సామాన్యులకు సాయం. ఆ సామాన్యుల పక్షాన నిలిచే కవులకు ఆలవాలం. ఏ భాషలో నైనా సరే " అలజడి మా హక్కు, ఆందోళన మా ఊపిరి, తిరుగుబాటు మా వేదాంతం" అని ఏ కాలం లోనైనా, చీకటి గుహలను ఎదుర్కున్న ఆదిమ పూర్వీకుల నుంచి, నేడు సాంకేతిక చీకటిని అన్ని వేపులా ఎదురుకుంటున్న ఆధునికుల దాకా, సంకల్పం చెప్పుకున్నారు కాబట్టే, ఈ చిన్న గోళం పై మానవ యాత్ర సాగుతున్నది. ఆ యాత్రకు ఒక సాక్షర సాక్షి సహదేవరావు మాస్టారు. ఒక గురువు మాటల లోని గురుత్వాకర్షణ ఈ కవితల్లోకి మిమ్మల్ని లాగుతుంది. రండి. ఆ సర్వశక్తిమయ, నిత్య నూతన సదా సనాతన ఆకర్షణలోకి %--% కవి వాక్కు నడిపించే ఒక ప్రశ్నల నాగరికతలోకి -

24 ఫిబ్రవరిన విశాఖలో జరిగిన సభలో పుస్తక ఆవిష్కరణ విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగి, బరంపురం వికాసం మిత్రులు పాల్గొన్నారు. వికాసం నుండి ఎం. వి. కామేశ్వరరావు ఎస్. పి



ఆదినారాయణ, కె కేదారి, దినకర్, కె ఎల్ ప్రసాద్ వచ్చారు. సభ రెండు సమావేశాలు గా జరిగింది. మొదటి సమావేశంలో లక్ష్మణరావుగారి మీద చిన్న వ్యాస సంపుటి విడుదలయ్యింది. దేవరకొండ సహదేవరావుకి లక్ష్మణరావు గారి పురస్కారం, సహదేవరావు దంపతులకు సన్మా నం జరిగింది. కె ఎల్ ప్రసాద్ లక్ష్మణరావు గారితో తనకి వికాసానికి ఉన్న అనుబంధాన్ని ఆయన విశిష్ట వ్యక్తిత్వాన్ని చెప్పారు. ఎం. వి. కామేశ్వరరావు కూడా లక్ష్మణరావు రచనలు వ్యక్తిత్వం గురించి మాట్లాడేరు. అందరూ ఈ పురస్కారం సహదేవరావుకి ఇవ్వడం సముచితంగా ఉందని ప్రశంసించారు. రెండవ సమావేశంలో సహదేవరావు రాసిన "చురుక్కులు" ప్రముఖ కథా రచయిత నిష్ఠల వెంకట రమణ మూర్తి ఆవిష్కరించారు. గరిమెళ్ళ నాగేశ్వరరావు మంగు శివరామ ప్రసాద్ రమణమూర్తి సమీక్షించారు సమావేశాలకు అదపా రామకృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరావు, హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఏ.వి.ఆర్.మూర్తి కవితలమీద మాట్లాదారు. సభలో వక్తలు, నిర్వాహకులు, లక్ష్మణరావు గారి స్ఫూర్తి వంతమైన పాత్ర ముందు తరాలకు ప్రేరణ కావాలని పిలుపునిచ్చారు.

-రామతీర్థ
98492 00385

ప్రతి సోమవారం

రైటర్స్ అకాడమీ

వారం వారం విపుల సాహిత్య విహారం

గార్షియా మార్క్వెజ్ రాయని ఉత్తరం (కవిత)

(ప్రఖ్యాత లాటిన్ అమెరికన్ రచయిత గెబ్రియేల్ గార్షియా మార్క్వెజ్ 91వ జయంతి 6 మార్చ్, సందర్భంగా)





ఒక క్షణం కనుక భగవంతుడు నేనొక పాత గుడ్డ బొమ్మనని మర్చిపోయి, ఒక దూగరంత ప్రాణం ఇస్తే నేను ఆలోచిస్తున్నవన్నీ చెప్పను కానీ, నేనేం చెప్తున్నానో ఆలోచించి చెప్తాను.

వస్తువులను అవి ఎంత ఖరీదైనవా అన్న కొలమానం తో కాక వాటి ఉపయోగం ఏమిటా అన్న దాని మీదనే వెల కడతాను.

తక్కువ నిదురిస్తాను, ఎక్కువ కలలు కంటాను ఎందుకంటే, నిదురించే ప్రతి నిమిషం మనం అరవై సెకండ్ల వెలుతురుని కోల్పోతున్నాము కనుక.

ఇతరులు పనీ లేకుండా తచ్చాడుతూ ఉంటే, నేను గమ్యం దిశగా నడుస్తాను. ఇతరులు నిద్రలో ఉండగా నేను మేల్కొంటాను .

ఇతరులు మాట్లాడుతున్నప్పుడు నేను వింటాను చక్కని చాకలెట్ ఐస్ క్రీమ్ ఆనందంగా ఆరగిస్తూ.

భగవంతుడు కనుక నాకొక దూగరంత జీవం ఇస్తేనా, కుదురుగా బట్టలేసుకుని సూర్యుడికి నా దేహాన్ని ఆరబోస్తాను, ఆత్మని కూడా.

అయ్యయ్యో నాకొక హృదయం ఉంటేనా ఆ మంచు మీద నా ద్వేషాలను రాత రాసి , ఎదురుచూస్తాను భానూదయం కోసం. వాంగో కలతో తారా నివహం పై బెనెడెట్టి కవితను బొమ్మ గీస్తాను, చంద మామంటి సెర్రట్ రాసిన గీతంతో సంధ్యా పానీయం అందిస్తాను.

నా కన్నీళ్లతో గులాబీ తోటలకు నీరు పెడతాను. ఆ ముళ్ళ నొప్పిని భరిస్తానే వాటి రేకలపై అవతరించిన ముద్దులను అద్దుకుంటాను. భగవంతుడా నాకు ఒకింత దూగరంత బతుకు ఉంటేనా %--

%నేను ప్రేమించే వారికి నేను వారిని ప్రేమిస్తున్నానని ఏ ఒక్క రోజైనా చెప్పకుండా ఉండను.

ప్రతి స్త్రీ పురుషునితో వారే నా అభిమాన వ్యక్తులని నచ్చచెప్తాను ప్రేమతో ప్రేమలో జీవిస్తాను.

వయసు మీదపడ్డాక, మనం ప్రేమలో పడటం అనుకుంటే వారికి వారెంత పొరపాటుగా ఆలోచిస్తున్నారో నిరూపిస్తాను , నిజానికి ఎప్పుడు ప్రేమలో పడడం మానుకుంటారో అప్పుడే, వారు ముసలి వారు అవుతారని ఇది తెలుసుకోండని కూడా చెప్తాను. పిల్లవాడికి రెక్కలిస్తాను, కానీ మందర ఎలాగ ఎగరాలో నేర్చుకునేలా చేస్తాను. వయసు మళ్లిన వారికి చెప్తాను, చావు ముసలి తనంతో కాక మరపుతో వస్తుందని. మీ అందరినుంచి నేనెంతో నేర్చుకున్నానని చెప్తాను.

ఎప్పుడైతే ఒక నవజాత శిశువు తండ్రి చిటికెన వేలిని తన బుల్లి గుప్పిటలో గట్టిగా పట్టుకుంటాడో, ఇక ఆ దన్నుతో జీవన యాత్రకు ఉద్యుక్తుడవుతున్నాడన్న మాట.

మనిషి మరో మనిషి ని చిన్న చూపు ఎప్పుడు చూడాలి అంటే, తను ఎదగడానికి తనకన్నా కింద ఉన్న వారికి తన చేయి అందిస్తున్నప్పుడే ఆ కింద చూపు సార్థకం అని తెలుసుకున్నాను. మీ నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను కానీ వాటిలో చాలా భాగం నిరుపయోగం అవుతాయి ఎందుకంటే, దురదృష్ట వశాత్తూ నేను కన్ను మూసాక నన్నే పెట్టెలో పెట్టి మూత వేస్తారు కనుక.

(ఇది నేను రాయలేదని మార్క్వెజ్ అనక పోయినా, తరువాత ఒక సంగీత వేత్త దీన్ని తన కృతిగా రూపొందించుకోడానికి రాశాడు అని పత్రికలు తెలిపాయి. కానీ లాటిన్ అమెరికన్ సాహిత్యానికి మణిదీపం లాంటి మార్క్వెజ్ పేరుతో ఈ వీడ్కోలు పాఠం ప్రచారంలో ఉన్నది).

మొజాయిక్ డెస్క్

దరిద్రుడు

- మునిపల్లెరాజు

సంజకెంజాయలు నలుదిక్కులా కమ్ముకొంటున్నాయి అప్పుడే. చిన్నిచిన్ని లేతమబ్బులతో అవృతమైన ఆకాశవీధిని, యిసుక దుమారాలు కప్పి వేస్తున్నాయి అప్పుడప్పుడు. ఊరిలోని రణగొణ ధ్వని, ఆ దీపావళి సంతోషకలాపాలు అస్పష్టంగా వినబడుతున్నాయి కాలువఒడ్డున కూర్చున్న హరికి.

ఇది రోజూ సామాన్యంగా కాలచక్రంతో దొర్లుకువచ్చే సాయంతనంగాదు. సంవత్సరంలో.. దీర్ఘమైన ఆ పన్నెండు నెలల్లో.. ఆ మస్పూట అరవై దినాల్లో, ఒక్క రోజున, ఒకసారిమాత్రమే వస్తుంది ఈ దీపావళి సుదినం. విశాలవిశ్వగోళంలోని సంపతోషమంతా మూర్తీభవించినట్టుగా ఉంది. ఆసంధ్యా రాగంలో.

ఊళ్ల ఊళ్ల నుండి అల్లుళ్ళు శ్వశురగృహాలకు వచ్చి - నెలల క్రిందట చూచిన తమ ప్రేయసీమణుల్ని ఆ పర్వదినంలో, నూతన శోభతో అలరారుతున్న తమ భార్యలను.. అవ్యాజానందంతో వీక్షిస్తూ గంటల్ని క్షణాలుగా గడుపుతున్నారు! ఎక్కడెక్కడో కళాశాలల్లో చదువులో మునిగిపోయిన యువక విద్యార్థులు -- ఆ నిఖిలానందమయ మైనగంటలకు తమ యిళ్ళు చేరుకొన్నందుకు - వేడి వేడి యువకరక్తంతో వుద్రూతలూగుతూన్నవారి వుద్వేగమగ్న హృదయాలకు తగిన ప్రోత్సాహం, యిస్తూన్నాయి ఆ నిమిషాలు. నూతనవస్త్రాలు ధరించి నీటుగా పచార్లు చేస్తున్నారు పిల్లలు - ఆరంగురంగుల దీపతోరణాలు నాట్యమాడుతోన్న వీధులలో, ఏ మూలనైనా.. అసలు యావత్తువిశ్వంలో - విచారం, దానిఛాయలకు నిలువనీడే లేదని తలలూగిస్తున్నాయి. కళకళలాడుతోన్న - వెలుగులు.


ఆగంభీర ప్రశాంతతో కూర్చున్న హరిని, ఏవో అనిర్వాచ్యమైన ఆవేదన కెరటాలు అలసట పెడ్తున్నాయి. అద్యంతాలులేని హరిభావపరం పరలు అతనినొక విషాదప్రకృతికి మోసుకుపోతున్నాయి. పోయినకొద్దీ ఆవిచార ప్రవాహపులోతు క్రమక్రమంగా హెచ్చుతోంది. హరి పూర్తిగా మునిగిపోతున్నాడు ఆలోతు నీటి ప్రవాహంలో.

హరి ఆలోచించుకున్నాడు : "విశాల ప్రకృతిలో ఏజీవికీలేని ఆరాటమూ, ఆవేదనా, చిత్త సంక్షోభా తనకెందుకు?" అని. ఎక్కువ కాలం విమర్శించుకోకుండానే అతనికి సమాధానం లభించింది. తానిప్పుడు దరిద్రదేవత ఒడిలో సుఖంలేని నిద్రను అనుభవిస్తున్నాడు. అకలత నిద్దురలో ప్రశాంతత శూన్యమైన తనకు, దుస్స్వప్నాలు వస్తున్నాయి ఒకటివెంట ఒకటి. వాటిఫలితంగా తాను మనోవైకల్యానికిలోనై ఆవేదన పడ్తున్నాడు. అంతే! దీనకంతటికీ కారణం తనపై దరిద్రదేవత విలయతాండవమన్నమాట.

ఆ దారిద్ర్య శృంఖలాలను విడగొట్టుకొని తన జీవితపథాన్ని సుఖమయం చేసుకోవడానికి ఏదేనా మార్గం వుందా అని నలుదిక్కులా తనదీనదృక్కుల్ని సారించి యేదోగొణుక్కున్నాడు - తనలో తాను. అంధకారబంధురమైన తన, మనోక్షేత్రాన్ని కంచు కాగడాలతో గాలించాడు. స్ఫూరించిన వుపాయాలు శూన్యం ! అంతంలేని ప్రకృతిని ఒక్కసారి కలయజూచాడు దైన్యంగా, తనకేదైనా మంత్రోపాసన చేస్తుందేమోనని, నిరాశదట్టంగా అలముకొన్న అవిశాలప్రకృతీలోంచి యేవిధమైన జవాబూ రాలేదు అద్భుతెరలను చీల్చుకొని,

"దరిద్రం ! అది చాలా బలవత్తరమైనది. దాన్ని నువ్వువంచలేవు" అంటోన్నది కాలువలో ఒక్క ఎగురు ఎగిరి మాయమైన చిట్టిచేప.

ఇంకా ఈ సృష్టి జాలంలో తనవంటి అభాగ్య జీవులెవరైనా వున్నారేమోనని. అతని జీవం లేని కళ్ళు పరిసరాలను దీర్ఘంగా తిలకించాయి. దూరాన్నుండి - ఎవరో తన ఈడుపిల్లలు వాహ్యాళికి బయలుదేరివస్తూన్నారు. అసూయగా, వారివంకా, మల్లెపూలలాంటి వారి తెల్ల గుడ్డలవంకాం అందచందంగా, గాలికి అల్లలాడుతోన్న అకాలరు చొక్కాలవంకా చూచాడు. మళ్లీ ఆ నిర్జీవ నేత్రాలతోనే, అపిచ్చి చూపులతోనే - నిశ్చలమైన కాలువనీటిలోనికి చూచాడు. వికాసమూ, వినోదమూ, దీప్తిలేని - తన విచార ఛాయల ప్రతిబింబం అస్పష్టంగా అవు పిస్తోంది. అతని విశాల నాసి కాపుటాల్నుండి దీర్ఘ నిశ్వాస మొకటి దూసుకువచ్చింది. భుజంమీద తనచొక్కా పెద్ద చిరుగు, క్షురకర్మలేక దట్టంగా దుబ్బుగా పెరిగిన తన కేశాలూ - అడ్డదిడ్డంగా ముఖం మీదపడి లేనిపోని వికృతరూపాన్ని కల్పిస్తున్నాయి తనకు. ఇంకోసారి తనవంకా -



ఆ వస్తోన్న కుర్రాళ్ల వంకా చూచాడు - చెమ్మగిల్లిన నేత్రాలతో తనకూ - వాళ్లకూ బేధాలు - ఒక్క టొక్కటిగా పోల్చుకుంటున్నాడు.

"వాళ్ళు ధరించిన గుడ్డలు తనకులేవు. వాళ్ల ముఖాల్లో ఉన్న కళ, నూతన అందం తనకులేదు, అసలు తానొక జీవచ్ఛవం! మరి తనకు డబ్బెక్కడ్నించి వస్తుంది? అవిలాసయుత జీవితం ఎక్కడ్నించి లభిస్తుంది?" అనుకున్నాడు మెల్లిమెల్లిగా హరి.

హరి వూహాస్రవంతులలోకి యింకా ఎన్నో వుపనదులువచ్చి ఐక్యమైపోతున్నాయి. తాను సమాజంలోని తదితర సభ్యులందరితో సరిసమానంగా చూడబడాలంటే తను బీదవాడై పుట్టివుండ గూడదు, తనకూ ఆబస్తీలో - యింటి దగ్గర్నుంచి ఏతండ్రో, ఏవుద్యోగంచేస్తున్న అన్నగారో, కావలసిన డబ్బు పంపిస్తూ వుంటే వాళ్ళందరితో పాటు తానూ ఒక మనిషిగా పరిగణించబడతాడు. మరి తన కాదూ! స్వగృహంలో పరిస్థితి! ప్రపంచంలోని దారిద్ర్యమంతా అక్కడే యిల్లుకట్టుకొని నివశిస్తోంది. తన తండ్రిచచ్చిన మరునాడే, యావదాస్తినీ, చేతికందినది అందినట్టుగా, అప్పులవాళ్లు కట్టుకుపోయారు. చివరకు - ఏకలో, గంజో యింత నీడపట్టున కాచుకొని తాగడానికైనా లేకుండా తమయిల్లును గూడా ఆ ఋణదాతలనబడే నరరూపరాక్షసులే ఆక్రమించుకున్నారు రాతికట్టడాల గుండెలతో ఏ పుణ్యాత్ముడో చూపించిన ఒక జానెడు కొంపలో తనతల్లి- ఎక్కడ ఒకనాడు తనతండ్రి పూలమ్మినాడో, అక్కడే కట్టెలమ్ముకుంటూ విశాలవిశ్వంలోని ఒక విషాద భరితమూ, దు:ఖభాజనమూనైన జీవితాన్ని గడుపుతోంది.

తానెంత తెలివిగలవాడైనా, తన పేదత్వాన్ని కారణంగా తీసుకొని ఎంతమాత్రమూ లెక్క చేయరు తోటి విద్యార్థులు. తనెంత విలువగల అభిప్రాయాన్నిచ్చినా త్రోసిపుచ్చుతారు. సంఘంలో ఎక్కడా తనకు గౌరవం లేదు. అవమానాగ్ని, క్రూరదానవ సంఘంతో చేరి, తన్ను నిలువునా దహించివేస్తుంది!

వారాలయిండ్లకు వెడితే అక్కడా అంతే! తమపిల్లలంతా పనికిరావని విడిచిపెట్టిన ఆచవట కూరలూ, చీమలుపట్టిన అచల్లెన్నమూ తనకు నిత్యనైవేద్యం! ఆకూడయినా, క్రమంగా దొరకుతుందా అంటే అదీమృగ్యమే-! వాళ్లయింట్లో ఏమీ యిబ్బందిల ఏకపోయినాసరే - "ఇవ్వాళ మా యింట్లో వల్లగాదు నాయనా ! ఇంకెక్కడైనా భోజనం చూచుకో" అని సునాయాసంగా అనేస్తారు. మరి ఆపాషాణహృయాల కేం తెలుసూ తన అకలిమంటల దహనం! మాడిన ప్రేవులమర్మర ధ్వనులూ !! దురభిమానం, తన్నా క్రమించుకోగా యింకోచోట యాచించలేక కటికపస్తులు, పడుకుంటాడు.

తనంటే గౌరవంలేకపోగా అనుమానం కూడా సమాజానికి, మరి తానొక బీదవాడు కాదూ! 'ఒసేయ్! ఆ వారాలపిల్లాడు హాల్లో వున్నట్టున్నాడు, ఆ పెట్టెల దగ్గిర కూర్చో!" అనీ

"ఏం బాబూ! తిన్నతర్వాత గూడా- ఎందుకట్లా తారట్లాడుతావ్! యింట్లో కూడా!"

అనీ - అప్పుడప్పుడు తన కర్ణపుటాలకు సోకి ప్రతీధ్వనిస్తుంటాయి కొందరు అజ్ఞానుల కూతలు. డబ్బుకు పేద అయినంతమాత్రాన - శీలానికి గూడా పేద అనా వీళ్ళ కుళ్లు అభిప్రాయం?!

హరి - ఆలోచనలతో అవగింజంతయినా ప్రయోజనం పొందలేదు. అతనికేమో పాలుబోలేదు! అభివృద్ధి నిరోధకమైన సంఘం తన్నట్లా తంటాలు పెడ్తూంటే యింకెంతకాలం సహిస్తాడూ? మళ్లీ హరి అనుకున్నాడు "సహించక చేసేదేమున్నది?" అని యీ దానవసమాజంలో, ఈ ఘోరదురన్యాయాల క్రింద, యీ పాపిష్టి యిక్కట్లమధ్యా, కాలంగడపటం దుర్లభం-! హరిబాబు చెమ్మగిల్లిన నేత్రాల వెంట జలజలమని ప్రవహించసాగాయి కన్నీటి కాల్వలు!

విరామమెరుగని అతడి లేతబుర్ర వేడిగా, చురుకుగా పనిచేస్తోంది ఈదుకుమించిన భావాలతో! తనవలె అభాగ్యులెందరో, సంఘవైపరీత్యం క్రింద పడి నలిగి నలిగి కుమిలిపోతున్నారు. వాళ్లందరూ, ఆ అభాగ్య జీవితాల్ని, మధురమైన తమ మృదులభావాలకు తమ మనస్సుల్లోనే సమాధులు నిర్మిస్తూ, అత్యంత విషాదభరితమైన సంఘటనల్నెదుర్కుంటూ భూమాతకు బరువుగా, తమకొరకే అన్నట్లుగా బదకడంలేదూ? చైతన్యంలేక, తామున్న పాడు వాతావరణంలోనే పెరిగి ప్రాణాలు విడుస్తున్నారు నిర్లక్ష్యంగా, తమ విలువను తాము గుర్తించలేక ! తాను యింత విచారించి, ఆలోచించి చేయ గలిగిందంతా అంతే అవుతుంది!

బరువుగా పాదాల్ని కదుపుతూ, లేతగడ్డిచేత గూడా అవమానించబడుతూ, నడువసాగాడు హరిబాబు ఆ మైదానంలో, ఆ నిశ్శబ్ధతలో అతనికి తన వెంటవస్తోన్న కారుచీకట్లో తోడు! తలపైకెత్తి చూచాడు. మానవజీవితంలోని ఆశాజ్యోతుల్లాగా మినుకు మినుకు మంటోన్న తారకలు చంద్రుడు లేని ఆకాశవీధిలో నిల్చున్నాయి. వాటిని చూసి హరి అన్నాడు. "మీరు వెలుగుతున్న ఆశాజ్యోతులు కారు! ఆరిపోతున్న ఆశాకిరణాలు"

మోతలు పెడ్తూ, చెవులకు తూట్లుపొడుస్తూ రైలుబండి తనవేపే వస్తోంది - దూరాన్నుంచి అర్థంలేనిదాని భీషణధ్వనులకు కూడా అర్థం చెప్పసాగాడు హరిబాబు, అతని మతిభ్రమణం అలాగే వుంది. "నావలె వేగంగా నీ జీవితరథాన్నితోలు!" అని ఒక్కకూతవేసింది రైలుబండి. హరి, తన భవిష్యత్తును నిర్ణయించుకోవలసిన గడియలు సమీపించాయని గట్టిగా అనుకున్నాడు. దూరాలోచన లేని అతనిమానసవీధికి వేడిరక్తం ఉరకలు పెట్టి ప్రవహించింది.

చేతులుజోడించి ఒక్కసారి తనసమాజానికి 'నమసే' అన్నాడు! అతని చివరిప్రార్థనయిది. "ఓ భగవంతుడా! నీవున్నావోలేవో, నాకు తెలియదు, నాకష్టాల్ని నీవు అడ్డలేక ఒక అసమర్థుడి వైనావు. ఇక నాకు దిక్కు లేకపోయింది. నేను ప్రకృతిలో కలిసిపోతున్నాను, క్షమించు."

రైలు నిర్భీతితో హరిబాబు మీదుగా పట్టాల పైన దొర్లిపోయింది. మళ్లీ రైలు నిర్గమించగానే ప్రకృతి నిశ్శబ్దదేవత ఒడిలోకి వ్రాలింది. రైలు కట్టంతా, ఎర్రనికొత్త సమాధిగా తయారైంది. ఊళ్లోటపాకాయల ధాం! ధూం!!లు వినబడుతూన్నై.

(1942లో కథాంజలి మాసపత్రికలో ముద్రణ)

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 12-3-2018

ఐఏడీవీఎల్ ఆధ్వర్యంలో ర్యాలీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ఐఏడీ వీఎల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నగ రంలో ర్యాలీ జరిగింది. స్థానిక ఆర్కేబీచ్‌లోని కాళీమాత ఆలయం నుండి వైఎంసీఏ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ మాదక ద్రవ్యాల వాడకంతో మన యువత నిర్వీర్యం అవుతోందన్నారు. దేశాభివృద్ధికి యువతే కీలకమని, ఈ నేపథ్యంలో చెడు వ్యసనాలలకు బానిస కావద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఐఏడీవీఎల్ ప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ

ప్రధమాలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





విశాఖసిటీ, న్యూస్‌లీడర్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఒంటింటికే పరిమితం కాకుడదని జెడ్పీచైర్‌పర్సన్ లాలం భవానీ తెలిపారు. ఆదివారం వెంకోజీపాలెం ప్రధమా ఆసుపత్రిలో యాజమాన్యం మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రధమా చైర్‌పర్సన్ డాక్టర్ శశిప్రభ అధ్యక్షతన నిర్వహించిన ఈవేడుకల్లో అతిధులతో పాటు ఆసుపత్రిలో వివిద విభాగాల్లో సేవలందిస్తున్న సుమారు 20మంది మహిళా వైద్యులను సత్కరించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయంగా శరవేగంగా అభివృద్ధి జరుగుతున్నప్పటికీ మహిళలపై దాడులు ఆగడం లేదన్నారు. ఆడపిల్లల సంరక్షణకై ప్రత్యేక చట్టా లున్నప్పటికీ అమలుచెయ్యడంలో తీవ్ర వైఫల్యం చెందుతున్నామని ఆవేధన వ్యక్తంచేశారు. వందల సంవత్సరాలక్రితం చికాగోలో మహిళలు కనీసవేత నాలకోసం, హక్కులు సాదించు కోవడంకోసం చేసిన పోరాటంలో అమరులయ్యారని గుర్తుచేశారు. 1910 సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి గుర్తించి మార్చి8వతేదీని అంతర్జా తీయ మహిళా దినోత్స వంగా ప్రకటించిందన్నారు. గర్భిణీలకు తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తున్న ప్రధమా ఆసుపత్రి యాజ మాన్యాన్ని అభినంది స్తున్నానన్నారు. డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ ఇప్పటికీ గృహ హింస, వరకట్నవేదింపులు, పనిచేసేచోట లైంగిక వేదింపులకు మహిళలు గురవుతున్నారన్నారు. ఇప్పటికి వందకి పైగా గైనిక్ కేసులు అతి తక్కువ ఫీజులు తీసుకుని చేశామన్నారు. పేదలకు తక్కువఖర్చుతో వైద్యం అందించడానికి ప్రధమా ఎల్లప్పుడూ ప్రదమంగానే వుంటుందన్నారు. 85శాతం వ్యాదులకు ఆరోగ్యశ్రీ, ఇన్సూరెన్స్ వంటివి వర్తిస్తాయని మిగతా వ్యాదులకు అతి తక్కువ ఫీజులతో వైద్యమందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిరిణ్ రెహ్మాన్, జీజీవర్షరాజ్, రంగనాయకీ, బొత్స ఉషా, డాక్టర్లు పూసర్ల విశ్వేశ్వర్రావు, ఆదినారాయణ అధికసంఖ్యలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖలో నేవీ చీఫ్ సునీల్ లంబ

నౌకదళ అధికారులు, సైలర్స్‌తో సమీక్ష





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారత నౌకాదళ అధిపతి సునీల్ లంబ రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు విచ్చేశారు. ఆయన దిల్లీ నుంచి ఐఎన్ఎస్ డేగాకు ప్రత్యేక విమానంలో వచ్చారు. ఆయనకు ఈఎన్‌సీ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ కరంబీర్‌సింగ్ సాదర స్వాగతం పలికారు. విశాఖలోని తూర్పు నావికాదళ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఐఎన్ఎస్ కళింగ, ఐఎన్ఎస్ కర్ణను సందర్శించారు. అక్కడ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం నేవీ అధికారులతో ప్రత్యేక సమీక్ష జరిపారు. ఆదివారం నౌకదళ ఫౌండేషన్ పాలక మండలి సమావేశంలో, వార్షిక సర్వసభ్య సమావేశాల్లో పాల్గొన్నారు.

బ్రాండిక్స్ 30వ వైద్య శిబిరానికి విశేష స్పందన









విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అచ్యుతాపురం మండల కేంద్రంలో బ్రాండిక్స్ అధ్యర్యంలో 30వ కంటి వైద్య శిబిరం ఆదివారం ప్రశాంతి పాలిటెక్నికల్ కళా శాలలో జరిగింది. ఈ వైద్య శిబిరానికి గ్రామీణ జిల్లాల వివిధ ప్రాంతముల నుంచి వృద్ధులు, యువత భారీ సంఖ్యలో 1000 మందికిపైగా హాజరయ్యారు. వచ్చిన వారికోసం బస్సు సౌకర్యం ఏర్పాటుచేసి మధ్యాహ్నం అల్పాహారం అందించారు. బ్రాండిక్స్ సేవ కార్యక్రమంలో భాగం ప్రజలకు వెలుగు నింపేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ వినియోగించుకొని వారి జీవితాల్లో ఆనందంగా ఉండాలని బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొరైస్వామి తెలిపారు. కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి నుండి పరీక్షలు నిర్వహించి కంటి పరీక్షలు జరిపి కంటి సమస్యలు ఉన్న వారిని కాకినాడ తరలించారు. అవసరమైన వారికి కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేసి తిరిగి బ్రాండిక్స్ వాహనంలో తీసుకుని వస్తారని తెలిపారు.

చిన్నారుల్లో సృజనను వెలికితీయాలి

కిడ్జీ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో వీఎస్ఈజడ్ కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ ప్రధమేశ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చిన్నారుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం ద్వారా వినూత్న అంశాలను ఆవిష్కరించవచ్చునని విశాఖ పట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ ఆర్.వి.ప్రథమేశ్ పిలుపు నిచ్చారు. నగరంలోని కిడ్జీ స్కూల్ ప్రథమ వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

దొండపర్తిలోని ఓ హోటల్లో జరిగిన ఈ వేడు కలకు ముఖ్య అతిధిలుగా వీఎస్ ఈజడ్ కస్టమ్స్ కమిషనర్ ప్రథ మేశ్‌తో పాటుగా పిల్లల వైద్య నిపు ణులు డాక్టర్ రవి కిరణ్‌రెడ్డి, డైటీషి యన్ సి.అనూరాధలు హాజ రయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రథమేశ్ మాట్లాడుతూ బాలలపై ఒత్తిడి పెంచకుండా ఆసక్తి కలిగించేలా బోధన చేయాలన్నారు.

సంప్రదాయ పద్ధతుల్లో బోధనకు పరిమితం కాకుండా చిన్నారులకు ఆసక్తి కలిగేలా వినూత్న పద్ధతులను అనుసరించాలని సూచించారు. నేటి పోటీ ప్రపం చంలో పాఠశాలల యాజమాన్యాలు పిల్లలపై ఒత్తిడి పెంచేలా బోధన సాగించడం విచారకర మన్నారు. కిడ్జీ వంటి స్కూల్స్‌లో ఆట పాటలతో విద్యార్థులకు బోధన చేస్తుండటం అభి నందనీయ మన్నారు. కేవలం విద్య సంబంధిత అంశాలకే పరిమితం కాకుండా నైతిక విలువలను బాల్యం నుంచే అలవర్చు కోవాలని సూచించారు.

బాలల వైద్య నిపుణులు డాక్టర్ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ, బాలల వైద్యం పట్ల తల్లి తండ్రు లతో పాటుగా పాఠశాల యాజ మాన్యాలు కూడా శ్రద్ధ వహించాలన్నారు. మానసిక ఒత్తిడికి గురికా కుండా పలు అంశాలపై అవగాహన కలిగిం చాలని సూచించారు. డైటీషియన్ సి.అనూ రాధ మాట్లాడుతూ, పిల్లలకు పౌషకాహార పదార్థాలను అందించాలన్నారు.

పోషకకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా విద్యా ర్థులు చురుగ్గా ఉండటంతో పాటుగా విద్యలోనూ, క్రీడల్లోనూ రాణించగలరని సూచిం చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టు కన్నాయి. ఉత్సా హంగా నృత్యాలు చేసిన ఆకట్టు కున్న విద్యార్థులను అభినందించి బహు మతులను కూడా అంద జేసారు. ఈ కార్య క్రమంలో సెంటర్ హెడ్ శిరీష, ప్రతినిధులు రవికుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మలేషియాలో వైభవోపేతంగా మహిళా దినోత్సవం



మలేషియా : మలేషియా తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. మహి ళల గొప్పదనాన్ని, విశిష్టతను వినిపించారు. మలేషియాలోని జోహర్ స్టేట్‌లో ఆర్గనైజర్ లక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మలే షియా తెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు దాతో ఆర్.కాంతారావు ఆకునాయుడు మాట్లాడుతూ ముందుగా మహిళలకు ప్రపంచ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ ఐక్యతతో ఉండాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మలేషియా తెలుగు ఫౌండేషన్ సభ్యులు, తదితర ప్రముఖులు, వివిధ సంస్థల మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖ రూరల్
విశాఖపట్నం
సోమవారం 12-3-2018

భద్రత నడుమ 10వ తరగతి ప్రశ్నాపత్రాలు

రావికమతం, న్యూస్‌లీడర్: ఈ నెల 15 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలు రావికమతం పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ ఏడాది మండలంలోని 11 హైస్కూళ్లలో 1,012 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరవుతున్నారు. మండలంలో ఆరు సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రావికమతం హైస్కూల్లో 200 మంది, బాలికల హైస్కూల్లో 150 మంది, మరుపాక మోడల్ స్కూల్లో 150 మంది, కొత్తకోట హైస్కూల్లో 250 మంది, కొత్తకోట జూనియర్ కాలేజీలో 180 మంది, కొత్తకోట మెయిన్ సెంటర్లలో 198 మంది చొప్పున విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి అప్పారావు తెలిపారు. మండల విద్యార్థులే కాక రోలుగుంట మండలం నుంచి కొంత మంది ఇక్కడు జంబ్లింగ్‌పై వస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉద్యాన వన పంటలు సాగే సీఎం లక్ష్యం

కమిషనర్ చిరంజీవి చౌదరి



శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న కమిషనర్ చిరంజీవి చౌదరి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఉద్యానవన పంటలను వంద లక్షల ఎకరాలలో సాగు చేయాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ కమిషనర్, ఇన్‌ఛార్జి వీసీ చిరంజీవి చౌదరి అన్నారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉద్యాన పంటలను మరింత అభివృద్ధిపరిచేందుకు ఈ హార్టికల్చర్ సెంటర్‌ను ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకొని జీడి, మామిడి, కొబ్బరి పంటలను మరింత దిగుబడులు పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలో సంపతిపురం వద్ద 120 ఎకరాలలో హార్టికల్చరల్ ఉద్యాన వన కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ముందుగా ఈ కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు 98 లక్షల రూపాయల నిధులను కూడా కేటాయించడం కూడా జరిగిందన్నారు. ఈ రీసెర్చ్ సెంటర్ వలన ఉద్యాన వన పంటలపై ఆసక్తి ఉన్న రైతులకు అధిక దిగుబడులపై అవగాహన సదస్సులను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు వస్తున్న ఆదాయం కంటే మూడు రెట్లు ఆదాయాన్ని ఉద్యాన వన పంటలు పండించే రైతులు పొందాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చొరవ వలనే ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇది 18వ రీసెర్చ్ సెంటర్ అని అన్నారు. ఎనిమిది హార్టికల్చరల్ యూనివర్సిటీలు, 18 వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హార్టికల్చరల్ హబ్‌గా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరిక అని అన్నారు. రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు ఈ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికే బ్రిటీష్ కాలం నాటి నుంచి అనకాపల్లిలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం రైతులకు ఎంతగానో సేవలను అందిస్తుందని ఎమ్మెల్యే పీలా అన్నారు. పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హార్టికల్చరల్ సెంటర్‌లో డైరెక్టర్‌గా ఉండడం వలనే మనకు ఈ సెంటర్ ప్రారంభమైందని అన్నారు. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, 75శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. హార్టికల్చరల్ అనేది వాణిజ్య పంట అని దీనిని మరింత అభివృద్ధి చేయాలని రైతులను కోరారు. రాబోయే రోజులలో ఇక్కడ ప్రారంభించిన హార్టికల్చర్ సెంటర్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలోనే నిలవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో హార్టికల్చరల్ డైరెక్టర్ దిలీప్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీ, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో బీవీ రమణ, మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కిరెడ్డి రమణబాబు, కాండ్రేగుల సురేష్, దావూద్ అలీ, దొడ్డి శ్రీనివాసరావు, బెల్లం వర్తకులు మళ్ల సత్యనారాయణ, దొడ్డి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న కమిషనర్ చిరంజీవి చౌదరి...
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబిక అమ్మవారిని హార్టికల్చర్ కమిషనర్, ఇన్‌ఛార్జి వీసీ చిరంజీవి చౌదరి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయన్ని పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కమిషనర్ చౌదరికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించి ప్రసాదాన్ని అందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ చిరంజీవి

మూతపడిన జీడిపిక్కల కర్మాగారం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని రాజాం, పోలేపల్లి జీడిపిక్కల కర్మాగారాలు మూతపడడంతో కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడ్డారు. కార్మికులు తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేయగా యాజమాన్యాలు అకస్మాత్తుగా ఫ్యాక్టరీలను మూసివేశారు.దీంతో సుమారుగా 500 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి ఫ్యాక్టరీలను తెరిపించి, కార్మికులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు గునపాలు పంపిణీ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది ఉపాధికూలీలకు ఆదివారం గునపాలు పంపిణీ చేశారు.ఈ ఏడాదిలో 50 నుండి 100 రోజుల వరకు ఉపాధి పనులు పూర్తి చేసిన కూలీలు 73 మందికి గునపాలు మంజూరయ్యాయి. కూలీలకు వీటిని మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు అందజేశారు.పనిముట్లను వినియోగించుకుని ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడి మృతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని వడ్డాది పెద్దేరు వంతెన వద్ద శనివారం రాత్రి ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.గ్రామానికి చెందిన దాడి రమణబాబు (70) వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. వంట పని నిమిత్తం వెళ్లేందుకు నాలుగు రోడ్ల కూడలికి బయలు దేరాడు. వీరవిల్లి నుండి ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ వంతెన వద్ద ఢీకొట్టింది. ట్రాక్టర్ ఇంజన్ రమణబాబు శరీరంపై నుండి వెళ్లి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.దీంతో మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.సమాచారం అందుకున్న ఎస్ఐ కృష్ణారావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాక్టర్ డ్రైవర్ పరారయ్యాడు.

కస్పాగ్రోయిన్ పరిశీలన

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది కస్పా గ్రోయిన్ పరిశీలనకు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు శనివారం సాయంత్రం మొలలోతు నీరున్న పెద్దేరు నదిలోకి దిగారు. గ్రోయిన్‌ను పరిశీలించారు. స్థానిక రైతుల సూచనలు మేరకు గ్రోయిన్ మరమ్మత్తుపనులు చేపట్టాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గం పరిధిలోని 7 గ్రోయిన్‌లకు సుమారుగా రూ.11కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. వడ్డాది కస్పాగ్రోయిన్‌కు రూ.1.06కోట్లు విడుదలయ్యాయని, టెండర్లు కూడా ఖరారయ్యాయన్నారు.వచ్చే ఖరీఫ్ నాటికి గ్రోయిన్ల పరిధిలోని ఆయకట్టు దారులకు సాగు నీరందిస్తామన్నారు.ఆయన వెంట గోవాడ సుగర్స్ ఛైర్మన్ మల్లునాయుడు, మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు, కస్పా నీటి సంఘం అధ్యక్షుడు దాడి పెదగోవింద, తదితరులు ఉన్నారు.

ఘనంగా మోదకొండమ్మ పండగ



మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని దొర్ల సురవరం గ్రామంలో ఆదివారం ఉదయం గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా జరిగింది. దొర్ల సురవరం గ్రామం నుంచే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేకంగా బాలిబోయిన దేముడు, గిలకం చిన సోమేశ్వరరావు కలిసి అమ్మవారికి, ఆలయానికి పూలతో అలంకరణ చేశారు. పాల సంఘం కార్యదర్శి ముప్పల రమణబాబు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మవారి జాతర సందర్భంగా మండల ఆహ్వాన క్రికెట్ టోర్నమెంట్, పులివేషాలు, నేలవేషాలు, బేతాళుడు వేషాలు, రాత్రికి సినీ రికార్డింగ్ డ్యాన్సు, సారంగధార బుర్రకథ, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శానాపతి మహాలక్ష్మి, పంజువంజుల గంగన్నదొర, శ్రీనాధు జగ్గారావు, దాసరి కొండబాబు, చందాక బుజ్జి, గింజాన దేముళ్లు, కరక నాగరాజు, దాసరి సన్యాసిరావు, బాలిబోయిన అప్పారావు పాల్గొన్నారు.

మిశ్రమ పంటలపై రైతుల ఆసక్తి

రోలుగుంట, న్యూస్‌లీడర్: మిశ్రమ పంటలపై మండల రైతాంతం ఆసక్తి చూపుతున్నారు. తక్కువ పెట్టుబడితో దిగుబడులు రావడంతో ఈ పంటలను మండలంలో పలు గ్రామాల్లో సాగు చేపట్టారు. బుచ్చింపేట, కుసర్లపూడి, జానకిరాంపురం, రత్నంపేట, అడ్డసరం తదితర గ్రామాల్లో బబ్బెర, మినుము, టేకు పంటలు, అలాగే రోలుగుట, గుండుబాడు, జె.నాయుడు పాలెం, కె.నాయుడుపాలెం, జగ్గంపేట తదితర గ్రామాల్లో జీడి తోటల్లో నువ్వు పంట, పడాలపాలెం, ఎస్.కొత్తూరు, కొండపాలెం, కొమరవోలు తదితర గ్రామాల్లో పెసర, బబ్బర్లు తదితర పంటలు వేశారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభించిన మంత్రి

నాతవరం, న్యూస్‌లీడర్:
నాతవరం మండలం నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలను రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారు ఆడుతున్న ఆటలను కొంచెం సేపు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఎప్పుడు కట్టుబడి ఉందన్నారు. దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు దళిత నిరుద్యోగ యువకులకు ప్రోత్సాహకరంగా అనేక పథకాలు అందిస్తున్నామన్నారు. దళిత యువతలోని దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని బయటకు తీసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అందరూ బాగా ఆడి నాతవరం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగంపల్లి సన్యాసీదేవుడు, జడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు లాలం అబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఎస్సీసెల్ అధ్యక్షులు నేతల విజయకుమార్, స్థానిక ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం, ఎంపీటీసీలు నూకరాజు, చీపురుపల్లి రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాసుపు అప్పారావు, నర్సీపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), రామ్ కుమార్, గోపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండలో.. దళిత యువకులను ప్రోత్సహించేందుకు వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం గొలుగొండ మండలం జోగుంపేటలో చంద్రన్న ముందడుగు దళిత తేజం కార్యక్రమంలో భాగంగా దళిత యువకులకు వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించి ఆయన వాల్‌బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించామన్నారు. దీనిలో భాగంగా చంద్రన్న ముందడగు దళిత తేజం కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను దళిత యువకులకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, మండలంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



వాలీబాల్ క్రీడాకారులతో మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నంలో.. నర్సీపట్నం ఎన్టీఆర్ మినీస్టేడియంలో దళితతేజం కార్యక్రమంలో భాగంగా దళిత యువకులకు వాలీబాల్ పోటీలను ఆదివారం నర్సీపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. దళిత యువకులకు క్రీడాస్ఫూర్తిని నింపేందుకు ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా పోటీచేస్తా: పరుచూరి

కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట గవరపేటలో పవర్ గణపతి సేవా సంఘం , బ్రహ్మకుమారీల పిలుపు మేరకు శనివారం సాయంత్రం పరుచూరి భాస్కరరావు హారతులతో స్వాగతం పలికి పూలదండలు వేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ రాజకీయంగా తనకు 25 సంవత్సరాలు అనుభవం ఉందని, గంటా శ్రీనివాసరావు ఎంపీగా పోటీ చేసినపుడు అనకాపల్లి నియోజకవర్గ స్థాయిలో అందరితో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కరించామన్నారు. చోడవరంలో గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా పోటీ చేసేటపుడు చోడవరం, అనకాపల్లి, భీమిలి నియోజకవర్గాల ప్రజలతో మంచి అనుబంధాలున్నాయని, ఇప్పుడు గంటాను విడిచి ఇండిపెండెంట్‌గా అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు ఆహ్వానం మేరకు ఏ పార్టీ టిక్కెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా పోటీ చేస్తానన్నారు. ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వారితో కూడా సత్సంబంధాలున్నాయన్నారు. పదవీకాలం పూర్తయిన వెంటనే వీరందరూ తనకు సహకరిస్తారన్నారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారాలతో ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, పరుచూరి భాస్కరరావుకి గజమాల వేసి స్వాగతం పలికారు. వీరితో పాటు బుదిరెడ్డి చిన్న, యల్లపు శ్రీనివాసరావు, పెంటకోట నాగేశ్వరరావు, వేగి త్రినాధరావు, పెంటకోట శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.



పరుచూరిని సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణ మండపానికి శంకుస్థాపన



మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట మధ్యవీధి రామాలయం వద్ద రూ.25లక్షల నిధులతో మంజూరైన కళ్యాణ మండపానికి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ముత్తంశెట్టి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రైతులు పక్షపాతి అని, అభివృద్ధి చేయడంలో చంద్రబాబునాయుడుకు సాటిలేరన్నారు. గతంలో పాలకులు ఎమ్మెల్యే, ఎంపీలు ఎడముఖం పెడముఖంగా తిరిగేవారని, అభివృద్ధికి కలసి పనిచేసేవారు కాదన్నారు. తమకైతే అటువంటి విభేదాల్లేవన్నారు. కలిసి నియోజకవర్గాలను అభివృద్ధి పనిచేస్తున్నామన్నారు. కశింకోట నుంచి శారదానది అటువైపు పొలాలకు వెళ్లేందుకు శారదానదిపై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.రెండు కోట్లు మంజూరు చేశామని, వాటికి టెండర్లు కూడా పిలిచామన్నారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామన్నారు. ప్రతిపక్ష నాయకులు కోర్టు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణరావు, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము, పంచదార్ల సూరిబాబు, డాక్టర్ కేకేవీవీ నారాయణరావు కుమారరాజా, వేగి వెంకటరావు, ఆదారి నర్సింగరావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మళ్ల లోవకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

దళితుల అభివృద్ధే టీడీపీ ధ్యేయం

చీడికాడ, న్యూస్‌లీడర్: దళితుల అభివృద్ధికి తెలుగుదేశంపార్టీ కృషి చేస్తుందని మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. ఆదివారం దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమాన్ని మండలంలోని వి.సింగవరం, బైలపూడి, బైతవరం, ఎ.అగ్రహారం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితవాడల అభివృద్ధితో పాటు వీధులలో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా వ్యక్తిగత అభివృద్ధికి టీడీపీ పెద్ద పీట వేస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి వాటి ద్వారా అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడానికి దళితుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో దళిత మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుచ్చు కళావతి, మండల అధ్యక్షుడు పేరపు కొండబాబు, అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, గండి మునసినాయుడు, ఆయా గ్రామాల టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




చీరలు పంపిణీ చేస్తున్న రామానాయుడు

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలని మండలంలోని బవులవాడ పంచాయతీ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీ మహిళలు ఆదివారం ఉదయం రోడ్డుపై ఖాళీ బిందెలతో బైఠాయించారు. స్థానిక 8, 9 వార్డు సభ్యులైన పేకేటి త్రినాథ్, గున్ను పైడమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని తాగునీరు అందించాల్సి ఉండగా మంచినీటి ట్యాంకు నుంచి సర్పంచ్ అనుచరుల గృహ నిర్మాణాల కోసం నీటిని ఎగువ ప్రాంతాలకు మళ్లిస్తున్నారన్నారు. ఈ విధంగా నీటిని మళ్లించడం వలన కాలనీలో నీటి ఎద్దడి ఏర్పడి కాలనీ వాసులకు తాగునీరు అందలేదని నిరసన తెలిపారు.

యూకలిప్టస్ చెట్ల కటింగ్‌కు అనుమతులు మంజూరు చేయండి



గొలుగొండ, న్యూస్‌లీడర్: వన సంరక్షణ సమితి పరిధిలో పెంచుతున్న యూకలిప్టస్ తోటల కటింగ్‌కు అటవీశాఖాధికారులు అనుమతులు మంజూరు చేయాలని విఎస్ఎస్ సభ్యులు కోరుతున్నారు. మండలంలోని కరక, పొగచెట్లపాలెం, కె.ఎల్లవరం, జానకిరాంపురం, నర్సింగబిల్లి, ఎర్రవరం, పుత్తడిగైరంపేట, కసిమి, అమ్మవరం విఎస్ఎస్ పరిధిల్లో గల అటవీ భూముల్లో 20 ఏళ్లుగా యూకలిప్టస్ తోటల పెంపకం చేపడుతున్నారు. ప్రస్తుతం ఇవి ఏపుగా పెరగడంతో ఈదురుగాలులు, భారీ వర్షాలకు నేల కూలుతున్నాయి. కొన్ని చోట్ల ఎండకు చెట్లు ఎండిపోతున్నట్టు చెపుతున్నారు. ఈ చెట్ల కటింగ్‌కు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ అంశాన్ని విలేకరులు డిఎఫ్ఓ గెద్దం శేఖర్‌బాబును వివరణ కోరగా విఎస్ఎస్ సభ్యులు చెట్లు తొలగించేందుకు తీర్మానాలు చేసి తమ కార్యాలయానికి పంపితే ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. అనంతరం వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని చెప్పారు.

మార్చిలోనే భానుడి భగభగలు

నాతవరం, న్యూస్‌లీడర్: మార్చి ప్రారంభంలోనే సూర్యుడి నిప్పులు కురిపిస్తున్నాడు. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా కూలీలు, కార్మికులు రోడ్ల పక్కన చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేథ్యంలో వడదెబ్బసోకే ప్రమాదం ఉందని జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. గతంలో వర్షాలు బాగా కురవడంతో తాండవ జలాశయం నీటితో కళకళలాడుతుంది. వ్యవసాయ పనుల్లో రైతులు బిజిగా ఉన్నారు. అయితే మార్చి మొదటి వారంలో ఎండల ఎక్కువయ్యాయి. రెండో వారానికి మరింత ఎక్కువయ్యాయి. ఈ అంశంపై వైద్యాధికారి అనూషరావు మాట్లాడుతూ ప్రస్తుం ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆరుబయట తిరగరాదని స్పష్టం చేశారు. ఎండలో వెళ్లాల్సి వస్తే తెల్లటి దుస్తులు, కళ్లకు అద్దాలు, టోపి ధరించాలన్నారు. లేదా గొడుగు తీసుకువెళ్లాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని మొదట వెంటనే తడి బట్టతో శరీరం మొత్తం తుడవాలని, కొంత ఉపశమనం పొందిన తర్వాత చికిత్స అందించాలన్నారు. ఏ మాత్రం అశ్రద్ధ చేయకూడదని తెలిపారు. తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలిన వారు ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి వెంటనే తీసుకురావాలని ఆమె సూచించారు.




బోసిపోయిన నాతవరం మెయిన్‌రోడ్డు

విజయవంతమైన పల్స్‌పోలీయో

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల దేవీ ఆలయంలో కేజేపురం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఆదివారం ఉదయం మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేజేపురం వైద్య సిబ్బంది పి.రవికుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేజేపురం ప్రభుత్వ వైద్య అధికారులు పి.ఈశ్వరప్రసాద్, సీహెచ్ శకుంతల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మాడుగుల మండలంలో 29 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక మొబైల్ టీమ్, మూడు సూపర్‌వైజర్ టీమ్‌ల ద్వారా 2,237 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శెట్టి మరియమ్మ, కె.రమణమ్మ, కె.కామేశ్వరి, జి.దేవి, కె.జగదీశ్వరి, పి.కృష్ణవేణి పాల్గొన్నారు. కేజేపురంలో ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించారు. మాడుగుల పట్టణంలో 825మందికి, వీరవల్లి అగ్రహారంలో 79 మందికి, గొటివాడ అగ్రహారంలో 136మందికి, ముకుందపురంలో 93 మందికి, కేజేపురంలో 244 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

బుచ్చెయ్యపేటలో.. రెండో విడత పల్స్‌పోలియో ఆదివారం నిర్వహించారు. మండలంలోని వడ్డాది,తురకలపూడి, బుచ్చెయ్యపేట పిహెచ్‌సీల పరిధిలో చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు.వడ్డాది పిహెచ్‌సీ వద్ద స్థానిక మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, పిహెచ్‌సీ ఛైర్మన్ మంచాల గోవింద, వైద్యాధికారి కె.ఎం,నాయుడులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియోని ప్రారంభించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు విధిగా పోలియోచుక్కలు వేయించాలని సూచించారు.



పోలియో చుక్కలు వేస్తున్న సూర్యారావు

నాతవరంలో.. నాతవరం మండలంలో పోలియో చుక్కల వేసే కార్యక్రమం ఆదివారం ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ కాశపు అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో రహిత సమానంగా భారతదేశాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ఖచ్చితంగా ఈ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

తుమ్మపాలలో.. అంగవైకల్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి అన్నారు. ఆదివారం తుమ్మపాల పీహెచ్‌సీలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. అనంతరం చిన్నారుల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన పలకరింపు వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ ఎన్.సుజాత, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, బొడ్డపాటి గంగ శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు కొణతాల శ్రీనివాసరావు, గొర్లి శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో...
పట్టణంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మునగపాకలో... మునగపాకలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో టీడీపీ నాయకుడు విల్లూరి నూక నర్సింగరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.